# జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ – జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 200, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -15 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## మండలిలో వైసీపీ నేతలపై మంత్రి నారా లోకేశ్ ఫైర్



2

- శాసనసభ సాక్షిగా తన తల్లిని అవమానించారన్న లోకేశ్
- అందుకే ఆనాడు చంద్రబాబు బాయ్ కాట్ చేశారని వెల్లడి
- జగన్ రెడ్డి కుటుంబం గురించి తాము ఏనాడూ మాట్లాడలేదని స్పష్టీకరణ

# ఆదిశగా చంద్రబాబు ఆలోచన

ప్రధానంగా ప్రజలు పెద్ద ఎత్తున గత వైసీపీ సర్కారుపై ఆగ్రహం వ్యక్తం

ఐదేళ్ల కాలపరిమితిలో పనులు చేసిన వారిని పరిగణనలోకి తీసుకోవాలన్నది నిబంధన

ఈ విమర్శల జడి ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో వినిపిస్తోంది

గత పదేళ్ల నుంచి కాంట్రాక్టుల రంగంలో ఉన్నవారికి అవకాశం కల్పించాలని ప్రభుత్వం భావించింది

వైసీపీ హయాంలో ఆ పార్టీ అనుకూల కాంట్రాక్టర్లు మాత్రమే పనులు చేశారు



2లో

అమరావతి : కూటమి సర్కారు దూకుడు పెంచింది. సూపర్ సిక్స్‌ను అమలు చేస్తూనే.. మరోవైపు కీలకమైన అభివృద్ధి వైపు దృష్టి పెట్టింది. ప్రధానంగా ప్రజలు పెద్ద ఎత్తున మిగతా..2లో

## ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థుల వయో పరిమితిపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



సభలో ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం విపక్షాల బాధ్యత అని సీఎం రేవంత్

ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థుల వయోపరిమితిపై కీలక వ్యాఖ్యలు

21 ఏళ్లు నిండినవారు అసెంబ్లీకి పోటీ చేసే అవకాశం కల్పిస్తూ చట్ట సవరణ చేయాలి

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో లీడర్ ఆఫ్ ది హౌస్, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ ఇద్దరికీ సమాన అవకాశాలున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## మా సోదరి షర్మిల గురించి ఇక్కడ అవసరం లేదు!: వైఎస్ జగన్



2

- అసెంబ్లీకి వెళ్లకుంటే రాజీనామా చేయాలన్న షర్మిల
- కాంగ్రెస్‌కు అస్తిత్వమే లేదని, వారి గురించి అవసరం లేదన్న జగన్
- అసెంబ్లీకి వెళ్లకుంటే వేటు వేస్తారా? రెడ్ అన్న జగన్
- అబద్ధాలపై నిలదీస్తే కేసులు పెడతారా? అంటూ ఆగ్రహం
- అరెస్టులు తన నుంచే మొదలు కావాలన్న జగన్



## నీ కుట్రలకు భయపడేవాళ్లు ఎవ్వరూ లేరు..
## అరెస్ట్ చేసుకో రేవంత్ : కేటీఆర్

- అరెస్ట్ చేసుకో రేవంత్ రెడ్డి అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్పష్టం
- రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు కేటీఆర్ పేరును సైతం ప్రస్తావించారు
- కేటీఆర్ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరుపై సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం

# బయటకొస్తున్న పాత జగన్ - గేమ్ షురూ..!!

తమ పార్టీ మాత్రమే అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్రలో ఉండటంతో తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్

అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోవటం పైన కూటమి నేతలు జగన్ ను టార్గెట్

ఇప్పుడు సైతం ప్రజల్లోనే ఎక్కువగా ఉండేందుకు జగన్ సిద్ధం అవుతున్నారు

ప్రభుత్వ నిర్ణయాలను గమనిస్తూ స్పందించాలని డిసైడ్ అయ్యారు

2లో



జనవరి నుంచి వరుసగా జిల్లాల్లో పార్టీ సమావేశాలతో పాటుగా.. జనంలోకి వెళ్లేందుకు జగన్ కసరత్తు చేస్తున్నారు. 2019 ఎన్నికల ముందు అసెంబ్లీ బహిష్కరించి.. పాదయాత్ర ద్వారా అధికారంలోకి రావటంతో.. ఇప్పుడు సైతం ప్రజల్లోనే ఎక్కువగా ఉండేందుకు జగన్ సిద్ధం

అమరావతి : మాజీ ముఖ్యమంత్రి జగన్ రూటు మార్చారు. కూటమి ప్రభుత్వం దూకుడుగా మిగతా..2లో

## రెండోసారి ఇంకా బాధ్యతలే చేపట్టలేదు..
## అప్పుడే మూడోసారి పోటీకి ట్రంప్ సై



2

2028లోనూ అమెరికా అధ్యక్ష రేసులో ఉంటానంటూ పరోక్షంగా వ్యాఖ్య

మీరు వద్దంటే మరోసారి అధ్యక్ష పదవికి పోటీ పడబోనన్న ట్రంప్

మూడోసారి అధ్యక్ష పదవి చేపట్టాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరి

## విద్యార్థుల ఆందోళనతో అట్టుడికిన యూపీ..
## పీసీఎస్ పరీక్షపై యోగి సర్కార్ వెనక్కి



2

లక్నో : విద్యార్థుల ఆందోళనతో ఉత్తరప్రదేశ్ సీఎం యోగి సర్కార్ వెనక్కి తగ్గింది. రెండ్రోజుల పాటు రెండు షిఫ్టులలో పరీక్షలు నిర్వహించాలన్న నిర్ణయాన్ని విరమిం చుకుంటున్నట్లు ప్రకటించింది. యూపీపీఎస్సీ ముందస్తు షెడ్యూల్ ప్రకారం.. యూపీపీఎస్సీ డిసెంబర్ 7,8న రెండు షిఫ్టులలో పీసీఎస్ పరీక్ష, మిగతా..2లో

## 50 మంది ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికీ
## రూ. 50 కోట్లు: బీజేపీపై సిద్ధరామయ్య సంచలనం



2

న్యూఢిల్లీ : కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భారతీయ జనతా పార్టీ పై సంచలన ఆరోపణలు చేశారు. తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు 50 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ. 50 కోట్ల చొప్పున ఇవ్వజూపిందని సిద్ధరామయ్య ఆరోపించారు. అయితే, ఇందుకు ఏ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కూడా అంగీకరించలేదని, మిగతా..2లో

## కర్మ ఎంత బలంగా ఉంటుంటో చెప్పడానికి
## రఘురామ ఉదంతమే నిదర్శనం



వివరాలు 2లో..

ఏపీ డిప్యూటీ స్పీకర్ గా రఘురామ ఎన్నిక

చైర్ లో కూర్చోబెట్టిన చంద్రబాబు, పవన్

ఇది దేవుడి స్క్రిప్టు అంటూ పవన్ వ్యాఖ్యలు

అమరావతి : ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఇవాళ ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా బాధ్యతలు స్వీకరించారు. రఘురామను చైర్ లో కూర్చోబెట్టిన అనంతరం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసెంబ్లీలో ప్రసంగించారు. కర్మ ఎంత బలంగా ఉంటుందో చెప్పడానికి రఘురామ ఉదంతమే నిదర్శనం అన్నారు. నరసాపురం లోక్ సభ నియోజకవర్గంలో మిమ్మల్ని మిగతా..2లో

## లగచర్ల దాడి ఘటన వెనుక బీఆర్ఎస్!



- కలెక్టర్ పై జరిగిన దాడిని బిఆర్ఎస్ పార్టీ ఎందుకు ఖండించలేదని ఆయన ప్రశ్నించారు
- కలెక్టర్ ప్రతీక్ జైన్ పై దాడి ఘటన వెనుక బిఆర్ఎస్ పార్టీ ఉందని తెలంగాణ మంత్రులు
- కేసిఆర్ ఈ ఘటన పైన ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలని బట్టి విక్రమార్క

# కులగణనతో ఏ ఇబ్బంది ఉండదు, ఎవరి రిజర్వేషన్లు తొలగించం

2లో



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బడ్జెట్‌లో విద్యాశాఖకు అత్యధిక నిధులు కేటాయించామని తెలిపారు.

- బడ్జెట్‌లో విద్యాశాఖకు అత్యధిక నిధులు కేటాయించాం
- డీఎస్సీ ద్వారా 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేశాం
- ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే కుల గణన జరగాలి
- కులగణను అడ్డువచ్చే ద్రోహులను సమాజంలోకి రానివ్వొద్దు

# మండలిలో వైసీపీ నేతలపై మంత్రి నారా లోకేశ్ ఫైర్

అమరావతి : గత వైసీపీ పాలనలో చంద్రబాబు ప్రతిరోజూ అసెంబ్లీకి వచ్చారని, నా తల్లిని అవమానించిన తర్వాతే బాయ్ కాట్ చేశారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. వైసీపీ దుష్ప్రచారం చేస్తోందంటూ ఆయన ఇవాళ శాసనమండలిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలిలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, వైసీపీ ప్రచారం పట్ల బదులిచ్చారు. "చంద్రబాబు సభ నుంచి పారిపోయారని వైసీపీ సభ్యులు మాట్లాడుతున్నారు. చంద్రబాబు గారు హౌస్ కు వచ్చారు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. అది గుర్తుపెట్టుకోండి మీరు. ఈ సభ గౌరవ సభగా మారిన తర్వాతే మళ్లీ వస్తా అన్నారు. నా తల్లిని అవమానించిన విషయం మీకు గుర్తులేదా? ఈ రోజు కావాలని సోషల్ మీడియాలో పోస్టులు కూడా అదే విధంగా పెడుతున్నారు. నా తల్లిని అవమానించలేదని మీరు ఏవిధంగా మాట్లాడతారు? మీరున్నారా హౌస్ లో? షర్మిల గారిని అవమానిస్తారు, విజయలక్ష్మి గారిని అవమానిస్తారు, నా తల్లిని అవమానిస్తారు! ఇవన్నీ గుర్తులేవా మీకు? నేను కూడా మీలాగే మాట్లాడగలను... కానీ, ఏనాడూ మేం మాట్లాడలేదు. జగన్ రెడ్డి కుటుంబం గురించి మేం ఏనాడూ మాట్లాడలేదు. మా సభ్యులు కూడా ఏనాడూ మాట్లాడలేదు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానిస్తే చూస్తూ కూర్చోమంటారా? 2022 వరకు చంద్రబాబు ప్రతి రోజూ హౌస్ కు వచ్చారు. ప్రతి రోజూ హౌస్ లో నిలబడ్డారు. సింగిల్ గా నిలబడ్డారు సింహంలా. గుర్తుపెట్టుకోండి, పోరాడారు. నా తల్లిని అవమానించారు గనుకనే బాధ తట్టుకోలేక సభను బాయ్ కాట్ చేసి బయటకు వెళ్లారు. సభలో మా ఎమ్మెల్యేలు ఉన్నారు. అదీ మా చిత్తశుద్ధి! మరి, ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు ఎందుకు రావడం లేదని అడుగుతున్నా. జగన్ రెడ్డి కాకుండా 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎవరిని అవమానించినా ఎట్టి పరిస్థితుల్లోనూ తాము సమర్థించడం లేదని బొత్స అంటున్నారు. ఎవరైతే ఆ రోజు అవమానించారో వారికి టికెట్లు ఇచ్చారు కదా. అది సమర్థించడం కాదా? వైసీపీ మండలిపక్ష నేత బొత్స ఆలోచించాలి. రాష్ట్ర ప్రజలు ఆనాడు చూశారు. అన్నీ రికార్డెడ్ గా ఉన్నాయి. బొత్స ఎందుకు సమర్థిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు" అంటూ నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.

## ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థుల వయో పరిమితిపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

సభను సమర్థవంతంగా నడిపే బాధ్యత స్పీకర్‌పై ఉంటుందన్నారు. సభలో ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం విపక్షాల బాధ్యత అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. గురువారం (నవంబర్ 14) జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఎస్సీఈఆర్టీలో విద్యార్థులు నిర్వహించిన అండర్-18 మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థుల వయోపరిమితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేయాలంటే 25 ఏళ్లు నిండాలనే నిబంధన ఉంది. ఓటు హక్కు పొందేందుకు వయో పరిమితి 21 సంవత్సరాల నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. కానీ, ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేయడానికి 25 ఏళ్ల వయసు ఉండాలనే నిబంధన మాత్రం సవరించలేదన్నారు సీఎం రేవంత్. ఈ నిబంధనను కూడా సవరించుకుని.. 21 ఏళ్లు నిండినవారు అసెంబ్లీకి పోటీ చేసే అవకాశం కల్పిస్తూ చట్ట సవరణ చేయాలన్నారు. దీంతో యువత చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశం ఉంటుందన్నారు. 21 ఏళ్లు నిండిన వారు ఐఏఎస్, ఐపీఎస్‌లుగా పనిచేస్తున్నప్పుడు.. 21 ఏళ్లు నిండిన వారు శాసనసభ సభ్యులుగా కూడా రాణిస్తారని బలంగా నమ్ముతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మాక్ అసెంబ్లీ తీర్మానాల్లో ఈ అంశాన్ని కూడా చేర్చి రాష్ట్రపతి, ప్రధానమంత్రికి పంపించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా అని రేవంత్ రెడ్డి తెలిపారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కును అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మా సోదరి షర్మిల గురించి ఇక్కడ అవసరం లేదు!: వైఎస్ జగన్

అమరావతి : అసెంబ్లీకి వెళ్లకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్న షర్మిల వ్యాఖ్యలపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. తన సోదరి గురించి ఇక్కడ మాట్లాడవద్దని మీడియాతో అన్నారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమయంలో షర్మిల వ్యాఖ్యలను ఓ మీడియా ప్రతినిధి ప్రస్తావించారు. మీరు రాజీనామా చేయాలని షర్మిల డిమాండ్ చేస్తున్నారు కదా? అని ప్రశ్నించారు. షర్మిల గురించి మాట్లాడవద్దని... అయినా వారికి ఏపీలో 1.7 శాతం మాత్రమే ఓటు బ్యాంకు ఉందన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి అస్తిత్వమే లేదని, ఇక వారి గురించి మాట్లాడాల్సిన అవసరం ఏమిటన్నారు. అసెంబ్లీకి వెళ్లకుంటే అనర్హత వేటు వేస్తారా? అలా అయితే సిద్ధమే... వేయమనండని జగన్ అన్నారు. అనర్హత వేటు అంశం వీళ్ల చేతిలో లేదన్నారు. అలా చేస్తే హైకోర్టుకు వెళ్తామన్నారు. కోర్టు చెబితే తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందే అన్నారు. తమకు 40 శాతం ఓట్లు వేసి ప్రజలు ప్రతిపక్ష హోదా ఇచ్చారని పేర్కొన్నారు. సభలో వైసీపీ మాత్రమే ప్రతిపక్షం కాబట్టి తమకు ఇవ్వాల్సిందే అన్నారు.

నా నుంచే అరెస్ట్ మొదలు కావాలి

హామీలపై ప్రశ్నిస్తే ప్రభుత్వం కేసులు పెడుతుందా? అని జగన్ మండిపడ్డారు. సూపర్ సిక్స్‌కు కావాల్సిన బడ్జెట్ రూ.74 వేల కోట్లు అని, కానీ వారు బడ్జెట్‌లో కేటాయించింది ఎంత? అని నిలదీశారు. అబద్ధాలు చెబుతున్నారని, అలాంటి వారి మీద 420 కేసు ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించారు. చంద్రబాబుపై 420 కేసు ఎందుకు పెట్టకూడదంటూ నేనే సోషల్ మీడియాలో పోస్ట్ పెడతాను... మా ఎమ్మెల్యేలు పెడతారు... మా ప్రతి కార్యకర్త ఈ పోస్ట్ పెట్టాలని పిలుపునిస్తున్నాను... ప్రతి ఒక్కరూ వారి వారి సోషల్ మీడియాలో ఈ పోస్టులు పెట్టండి.. అని పిలుపునిచ్చారు. అప్పుడు ఎంతమందిని అరెస్ట్ చేస్తారో చూస్తానని మండిపడ్డారు. అరెస్ట్ చేయాలంటే తన నుంచే మొదలు కావాలన్నారు. అప్పులపై అబద్ధపు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమయంలో రాష్ట్ర అప్పు రూ.10 లక్షల కోట్లు అంటూ గవర్నర్‌తో అబద్ధం చెప్పించారని, ఇప్పుడు మాత్రం రూ.6.46 లక్షల కోట్లుగా పేర్కొన్నారన్నారు. మరి మొదట చెప్పిన లక్షల కోట్లు ఎక్కడకు పోయాయని ప్రశ్నించారు. వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని కూటమి ప్రభుత్వం చెబుతోందని... కానీ అవన్నీ తమ హయాంలో పునాది పడినవే అన్నారు.

## నీ కుట్రలకు భయపడేవాళ్లు ఎవ్వరూ లేరు.. అరెస్ట్ చేసుకో రేవంత్ : కేటీఆర్

హైదరాబాద్ : కుట్రలకు భయపడేవాళ్లు ఎవ్వరూ లేరు.. అరెస్ట్ చేసుకో రేవంత్ రెడ్డి అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్పష్టం చేశారు. లగచర్ల దాడి ఘటన కేసులో ప్రభుత్వం కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆయన రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు కేటీఆర్ పేరును సైతం ప్రస్తావించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో కేటీఆర్‌తో బీఆర్ఎస్ నేతల ఆదేశాలు ఉన్నాయని.. రైతులను ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టారని రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో కేటీఆర్ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరుపై సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవనిదిరా కుట్ర? ఏంది ఆ కుట్ర? అంటూ తీవ్రంగా స్పందించారు. నీకు ఓటేసిన పాపానికి వారి భూములను కాజేయాలనుకోవడం కుట్ర కాదా? అంటూ నిలదీశారు. నీ అల్లుని కోసమో, అన్న కోసమో.. రైతన్న నోట్లో మట్టి కొట్టడం కుట్ర కాదా? అంటూ ప్రశ్నించారు. గత తొమ్మిది నెలలుగా రైతుల జీవితాలను రోడ్డుకు ఈడ్వడం కుట్ర కాదా? ధ్వజమెత్తారు. నీ ప్రైవేట్ సైన్యంతో తండ్రిని కొడుక్కి, బిడ్డను తల్లికి, భార్యను భర్తకి దూరం చెయ్యడం ఎవరి కుట్ర? అని మండిపడ్డారు. పేద లంబాడా రైతులను బూతులు తిట్టి, బెదిరించింది ఎవరి కుట్ర? ఎవని కోసం కుట్ర! మర్లపడ రైతులు, ఎదురు తిరిగిన పాపానికి నడవలేకుండా చిత్రహింసలు పెట్టింది ఎవరి కుట్ర? అంటూ ప్రశ్నించారు. 50 లక్షల బ్యగులతో దొరికిన దొంగలకు, రైతు కష్టం కుట్రగా కాక ఎలా కనిపిస్తుంది? అంటూ ఘాటుగా స్పందించారు. నన్ను ఏదో ఒక కేసులో నువ్వు ఇరికించి అరెస్ట్ చేస్తావని ఎప్పుడో తెలుసునని.. రైతుల గొంతైనందుకు అరెస్ట్ చేస్తే గర్వంగా జైలుకు పోతానన్నారు. నీ కుట్రలకు భయపడేవాళ్లు ఎవ్వరూ లేరు.. అరెస్ట్ చేసుకో రేవంత్ రెడ్డి.. చూద్దువుగాని నిజానికి ఉన్న దమ్మేంటో అంటూ 'ఎక్స్' పోస్ట్‌లో కేటీఆర్ స్పష్టం చేశారు.ద

## రెండోసారి ఇంకా బాధ్యతలే చేపట్టలేదు.. అప్పుడే మూడోసారి పోటీకి ట్రంప్ సై



న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో సంచలన విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ రెండోసారి ఇంకా బాధ్యతలు చేపట్టనేలేదు. కానీ అప్పుడే మూడోసారి పోటీపడాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. పార్టీ మద్దతుదారులు వద్దంటే తప్ప మరోసారి అధ్యక్ష ఎన్నికల బరిలో ఉంటానని పరోక్షంగా వెల్లడించారు. ఈమేరకు బుధవారం జరిగిన రిపబ్లికన్ నేతల సమావేశంలో ట్రంప్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి ముందు రిపబ్లికన్ నేతలు ప్రెసిడెంట్ గా ఎన్నికైన ట్రంప్ ను ఘనంగా స్వాగతించారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. 'ఎన్నికల్లో విజయం సాధించడం బాగుంది కదా.. మీరు వద్దంటే నేను మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయను' అని అన్నారు. అమెరికా రాజ్యాంగం ప్రకారం రెండుసార్లు అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి మూడోసారి పోటీ చేయడానికి వీలులేదు. ఈ విషయంపై అమెరికా రాజ్యాంగానికి 22వ సవరణ చేశారు. ప్రెసిడెంట్ గా ఏ వ్యక్తి అయినా రెండుసార్లకు మించి బాధ్యతలు చేపట్టకూడదని ఈ సవరణ చెబుతోంది. అయితే, ఈ సవరణ ప్రతిపాదించిన సమయంలో కానీ, అమలులోకి వచ్చిన కాలంలో కానీ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న, తాత్కాలికంగా అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న వారికి మినహాయింపు ఉంటుందని పేర్కొంది. ఈ సవరణ అమలులోకి వచ్చిన ఏడేళ్ల తర్వాత రాష్ట్రాల సమ్మతితో ఈ రూల్ ను తొలగించవచ్చని పేర్కొంది. నాలుగింట మూడోవంతు శాసన సభ్యులు ఆమోదం తెలిపితే మరోసారి రాజ్యంగ సవరణ చేసి ఈ రూల్ ను మార్చవచ్చని తెలిపింది. దీంతో రెండు సార్లు అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన తర్వాత ట్రంప్ మూడోసారి కూడా అధ్యక్షుడిగా పోటీ చేయాలంటే అమెరికా రాజ్యాంగానికి సవరణ చేయాల్సి ఉంటుంది. ట్రంప్ తాజా వ్యాఖ్యలు చూస్తే ఈ సవరణ దిశగా ప్రయత్నాలు చేస్తాదని అమెరికా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# ఆదిశగా చంద్రబాబు ఆలోచన



మొదటి పేజి తరువాయి

గత వైసీపీ సర్కారుపై ఆగ్రహం వ్యక్తం చేసిన అంశం.. రహదారులు. చిన్న చిన్న గుంతలను కూడా పూడ్చేందుకు నిధులు ఇవ్వలేదని ఎమ్మెల్యేలు సైతం అనేక సందర్భాల్లో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కారణంగానే మైలవరం వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ బయటకు వచ్చారు. పురుగులు పడి.. ఆగిన టి20 క్రికెట్ మ్యాచ్ ఆయనొక్కరే కాదు.. చాలా మంది పార్టీలో ఉండి కూడా.. ఇవే విమర్శలు చేశారు. ఇది ప్రజలను బాగా ప్రభావితం చేసింది. వైసీపీ హయాంలో కనీసం ఒక్క చిన్నపాటి రోడ్డును కూడా నిర్మించలేదన్న విమర్శ లు కూడా తారస్థాయికి చేరాయి. ఖచ్చితంగా ఇలాంటి సమయంలోనే.. కూటమి సర్కారు పక్కా వ్యూహం తో ముందుకు సాగాలని నిర్ణయించుకుంది. వచ్చే సంక్రాంతి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను బాగు చేయాలని నిర్ణయించింది. దీనిలో భాగంగానే 2 వేలే కోట్ల రూపాయలను రహదారులకు కేటాయించారు. ఇవి పట్టణ ప్రాంతాల్లో రహదా రుల నిర్మాణానికి సరిపోతాయి. ఇక, పంచాయతీలకు 4 వేల కోట్ల రూపాయలను కూడా కేటాయించారు. మొత్తంగా వచ్చే సంక్రాంతికి రహదారులు మెరుస్తాయన్నది కూటమి నాయకులు చెబుతున్న మాట. అయితే..ఇక్కడే నిశిత విమర్శలు తెరమీదికి వచ్చాయి. ఈ పనులు చేసేందుకు సాధారణంగా కాంట్రాక్టర్లను నియమిస్తారు. దీనికి గాను.. ఐదేళ్ల కాలపరిమితిలో పనులు చేసిన వారిని పరిగణనలోకి తీసుకోవాలన్నది నిబంధన. కానీ, గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో ఆ పార్టీ అనుకూల కాంట్రాక్టర్లు మాత్రమే పనులు చేశారు. దీంతో టీడీపీ అనుకూల కాంట్రాక్టర్లు.. సైలెంట్ అయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా ఈ నిబంధనను సడలించింది. ఐదేళ్ల నుంచి పనులు చేస్తున్నవారు కాదు.. గత పదేళ్ల నుంచి కాంట్రాక్టుల రంగంలో ఉన్నవారికి అవకాశం కల్పించాలని ప్రభుత్వం భావించింది. దీనికి సంబంధించి జీవో ఇచ్చింది. ఇదే విమర్శలకు దారి తీసేలా చేసింది. పదేళ్లు అంటే.. గత టీడీ హయాంలో పనులు చేసిన ఆ పార్టీ అనుకూల కాంట్రాక్టర్ల కోసమే ఇలా నిబంధ న సడలించారంటూ.. ఓ వర్గం ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శల జడి ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో వినిపిస్తోంది. దీని నుంచి బయటపడాల్సిన అవసరం టీడీపీపై ఉంది. ఈ క్రమంలో అనుభవం ప్రాతిపదికగా.. పదేళ్ల నుంచి కాంట్రాక్టు రంగంలో ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తే.. కూటమి సర్కారుపై విమర్శలు తగ్గే అవకాశం ఉందని అంటున్నారు. కాబట్టి ఆదిశగా చంద్రబాబు ఆలోచన చేయాల్సి ఉంది.

## బయటకొస్తున్న పాత జగన్ - గేమ్ షురూ..!!

మొదటి పేజి తరువాయి

వెళ్లాలని డిసైడ్ అయ్యారు. జగన్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నాలుగు వైపులా ఉక్కిరి బిక్కిరి చేస్తున్న వేళ జగన్ సైతం కొత్త సవాళ్లకు సిద్ధం అవుతున్నారు. ప్రభుత్వం తాజాగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ తో పాటుగా పారిశ్రామిక ఒప్పందాల పైనా స్పందించారు. చంద్రబాబు మోసం చేసారంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారం ప్రారంభించారు. తన పైన అనర్హత వేటు పైన సవాల్ చేసారు.

జగన్ సవాల్

మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోవటం పైన కూటమి నేతలు జగన్ ను టార్గెట్ చేస్తున్నారు. తమ పార్టీ మాత్రమే అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్రలో ఉండటంతో తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశం పైన ఇప్పటికే కోర్టుకు వెళ్లారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పైన స్పందించారు. కూటమి ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు బడ్జెట్ లో నిధులు అవసరం మేరకు కేటాయించకపోవటాన్ని ప్రశ్నించారు.

దూకుడుగానే వెళ్లాలని

చంద్రబాబు మోసం చేసారంటూ జగన్ స్వయంగా సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తూ ట్వీట్లు పోస్టు చేసారు. పార్టీ అభిమానులు అందరూ చంద్రబాబును ప్రశ్నిస్తూ పోస్టులు చేయాలని సూచించారు. ఈ పోస్టుల పైన అరెస్టులు మొదలైతే తన నుంచే మొదలు పెట్టాలని సవాల్ చేసారు. అదే విధంగా అసెంబ్లీకి వెళ్లకపోవటంతో అనర్హత వేటు వేస్తారనే అంశం పైనా జగన్ స్పందించారు. అనర్హత వేటు వేస్తారా.. రెడీ, చేయమనండీ..తాను సిద్ధమంటూ జగన్ సవాల్ చేసారు. అనర్హత వేటు వేయటం వీళ్ల చేతుల్లో లేదని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ప్రస్తుతం చెబుతున్న పెట్టుబడులు అన్నీ తమ హాయంలో చేసుకున్న ఒప్పందాలేనని జగన్ చెప్పుకొచ్చారు.

జనంలోకి జగన్

పార్టీ ఓటమికి కేడర్ ను జగన్ పట్టించుకోకపోవటం.. జనంతో కలవకపోవటం ప్రధాన కారణాలుగా పార్టీ సమీక్షల్లో తేల్చారు. దీంతో..ఇప్పుడు కూటమి జగన్ లక్ష్యంగా రాజకీయ దాడి పెంచటంతో, ఇక తాను అదే స్థాయిలో కౌంటర్ చేయాలని జగన్ నిర్ణయించారు. ప్రభుత్వ నిర్ణయాలను గమనిస్తూ స్పందించాలని డిసైడ్ అయ్యారు. ఇక.. జిల్లాల పర్యటనలకు జగన్ సిద్ధం అవుతున్నారు. జనవరి నుంచి వరుసగా జిల్లాల్లో పార్టీ సమావేశాలతో పాటుగా.. జనంలోకి వెళ్లేందుకు జగన్ కసరత్తు చేస్తున్నారు. 2019 ఎన్నికల ముందు అసెంబ్లీ బహిష్కరించి.. పాదయాత్ర ద్వారా అధికారంలోకి రావటంతో.. ఇప్పుడు సైతం ప్రజల్లోనే ఎక్కువగా ఉండేందుకు జగన్ సిద్ధం అవుతున్నారు. జగన్ దూకుడు పెంచటంతో ఇప్పుడు కూటమి నేతలు ఎలాంటి అడుగులు వేస్తారనేది ఆసక్తి కరంగా మారుతోంది

## విద్యార్థుల ఆందోళనతో అట్టుడికిన యూపీ.. పీసీఎస్ పరీక్షపై యోగి సర్కార్ వెనక్కి

మొదటి పేజి తరువాయి

డిసెంబర్ 22,23న రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్(ఆర్వో-ఏఆర్వో) ప్రిలిమినరీ పరీక్షను మూడు షిఫ్టలలో నిర్వహించాల్సి ఉంది. ఈ తరుణంలో పలు కారణాల వల్ల పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు యూపీపీఎస్సీ తెలిపింది. కొత్త పరీక్ష నిర్వహణ తేదీని ప్రకటిస్తామని చెప్పింది.

విద్యార్థులు ఆందోళన బాట

యూపీపీఎస్సీ నిర్ణయంపై ప్రయోగరాజ్‌లోని యూపీపీఎస్సీ కార్యాలయం ఎదుట విద్యార్థులు ఆందోళన బాటపట్టారు. గత నాలుగు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30వేల మంది విద్యార్థులు నిరసన చేపట్టారు. షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహించకపోవడం, పేపర్ లీకేజీ, రోజుల వ్యవధిలో షిఫ్టలలో పరీక్షలు నిర్వహించేలా షెడ్యూల్ విడుదలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డెక్కారు. భారీ కేడ్లను తొలగించుకుంటూ యూపీపీఎస్సీ కార్యాలయంలోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నించారు. పలువురు విద్యార్థుల్ని అదుపులోకి తీసుకున్నారు. యోగి సర్కార్ తీరుపై విద్యార్థులు, ప్రతిపక్షాలు దుమ్మెత్తి పోశాయి. ఈ క్రమంలో పీసీఎస్ పరీక్షను రెండ్రోజులు రెండు షిఫ్టలలో కాకుండా ఒకే రోజు రెండు షిఫ్టలలో నిర్వహించేందుకు అంగీకరించింది. ఆర్వో-ఏఆర్వో పరీక్షను వాయిదా వేస్తున్నట్లు చెప్పింది.

లీకుల బెడద.. వాయిదాల పర్వం

ఈ ఏడాది జనవరిలో యూపీ సీఎం యోగి సర్కార్ సివిల్ సర్వీస్ పరీక్షలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫికేషన్ ప్రకారం..సివిల్ సర్వీస్ పరీక్షలను మార్చిలో నిర్వహించాలి. కానీ ఆ పరీక్షలను అక్టోబర్‌కు పోస్ట్‌పోన్ చేసింది. దీంతో పాటు ప్రావెన్షియల్ సివిల్ సర్వీసెస్, రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ పరీక్షల్ని ఫిబ్రవరిలో నిర్వహించాల్సి ఉండగా పేపర్ లీకేజీ దెబ్బకు ఈ పరీక్షల తేదీలను మార్చేసింది.

## 50 మంది ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికీ రూ. 50 కోట్లు: బీజేపీపై సిద్దరామయ్య సంచలనం

మొదటి పేజి తరువాయి




అందుకే ఇప్పుడు బీజేపీ తమపై తప్పుడు కేసులు పెడుతోందని అన్నారు. 'సిద్ధరామయ్య ప్రభుత్వాన్ని ఎలాగైనా పడగొట్టాలని, వారు (బీజేపీ) 50 మంది ఎమ్మెల్యేలకు రూ.50 కోట్లు ఆఫర్ చేశారు. వారికి అంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది? మాజీ ముఖ్యమంత్రులు బీఎస్ యడియూరప్ప, బసవరాజ్ బొమ్మై , ప్రతిపక్ష నేత ఆర్.అశోక, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర డబ్బులు ముద్రించారా?' అని సీఎం సిద్ధరామయ్య ప్రశ్నించారు. మైసూరు జిల్లాలోని టి నరసిపుర అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.470 కోట్ల విలువైన ప్రజాపనులను ప్రారంభించిన అనంతరం సిద్ధరామయ్య ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి చెందిన నేతలంతా రూ. కోట్లు సంపాదించారని, ఆ నగదును ఎమ్మెల్యేలకు ఎరగా వేశారని ఆరోపించారు. అయినప్పటికీ తమ ఎమ్మెల్యేలు ఎవరూ తలొగ్గకపోవడంతో ఎలాగైనా తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నాలు చేశారని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. మరోవైపు, కర్ణాటక రాష్ట్రంలోని మూడు నియోజకవర్గాల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ధీమా వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల్లో పార్టీ విజయంపై వందశాతం నమ్మకం ఉందన్నారు. కాగా, బువారం చన్నపట్న, ??శిగ్గవ్, సండూర్ స్థానాలకు పోలింగ్ జరిగింది. మరోవైపు, మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) కేసులో ఈడీ దర్యాప్తుకు సంబంధించి, చట్టబద్ధంగా జరిగే ఏ దర్యాప్తును ప్రభుత్వం వ్యతిరేకించదని సిద్ధరామయ్య అన్నారు.

## కర్మ ఎంత బలంగా ఉంటుంటో చెప్పడానికి రఘురామ ఉదంతమే నిదర్శనం

మొదటి పేజి తరువాయి

అడుగుపెట్టనివ్వబోమని సవాల్ చేసిన వారు ఇవాళ మీ ముందు అసెంబ్లీలో అడుగుపెట్టలేకపోయారు... కర్మ అంటే ఇదే... రఘురామ డిప్యూటీ స్పీకర్ పదవికి ఎన్నిక కాగా, రఘురామ ముందుకు వారు రాలేని పరిస్థితులు ఏర్పడ్డాయి... ఇది దేవుడు రాసిన స్క్రిప్టు... ఇది ప్రజాస్వామ్యం గొప్పదనం అని పవన్ వివరించారు. "గత ప్రభుత్వంలో మనమందరం ఏదో ఒక రకంగా ఇబ్బందులు ఎదుర్కొన్నాం... గత ప్రభుత్వ హయాంలో రాజకీయాలు కలుషితం అయ్యాయి... ఎన్ని కష్టాలు ఎదురైనా మీ పోరాట పటిమ అభినందనీయం... ఉండి అసెంబ్లీ స్థానం నుంచి 56 వేలకు పైగా మెజారిటీతో మీరు అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ అయ్యారు. ఆ పదవికి వన్నె తెచ్చి, సభను గౌరవ సభగా ఉన్నత స్థానానికి చేర్చుతారని ఆశిస్తున్నాను. క్రిమినల్ మైండ్ సెట్ తో ఉన్న వాళ్లను రాజకీయాల్లోకి రానివ్వకూడదు. నేర మనస్తత్వం ఉన్నవాళ్లు వ్యవస్థలను గౌరవించరు, రాజ్యాంగ విధానాలను గౌరవించరు. గతంలో రఘురామకృష్ణరాజును ఎలా బాధించారో చూశాం. అంతకుముందు, సుప్రీంకోర్టు జడ్జిలను కూడా వదల్లేదు. ఓ మోస్తరు కార్యకర్తలను కూడా వదల్లేదు. ప్రతిపక్షంలో ఎవరినీ వదల్లేదు. స్వయంగా వారి పార్టీ తరపున ఎంపీగా ఎన్నికైన రఘురామను ఇబ్బందిపెట్టారు. విధానాల పరంగా విభేదించినందుకు శారీరకంగా, మానసికంగా వేధించారు. ఎంపీని అరెస్ట్ చేస్తారు, ఇబ్బంది పెడతారు అని అనుకున్నాం కానీ... నాడు రఘురామపై థర్డ్ డిగ్రీ పద్ధతులు ప్రయోగించడం, బెదిరించడం దారుణం. ఆ రోజున రఘురామ పరిస్థితిపై చంద్రబాబు వెంటనే స్పందించారు, ఏం జరుగుతుందోనని నాక్కూడా భయం వేసింది. ఆయన పరిస్థితి పట్ల చాలా ఆవేదన కలిగింది. క్రిమినల్స్ రాజ్యమేలితే ఎలా ఉంటుందో ఆ రోజున నాకు అర్థమైంది. ఓటు చీలనివ్వకూడదని నేను తీసుకున్న నిర్ణయం సరైనదేనని... ఇవాళ మిమ్మల్ని డిప్యూటీ స్పీకర్ పదవిలో చూశాక అర్థమైంది. మిమ్మల్ని ఈ పదవిలో చూస్తుంటే నాకెంతో సంతోషంగా ఉంది" అంటూ రఘురామను ఉద్దేశించి పవన్ వ్యాఖ్యానించారు.

## లగచర్ల దాడి ఘటన వెనుక బీఆర్ఎస్!

హైదరాబాద్ : వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్ పైన, అధికారుల పైన దాడి చేసిన ఘటన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపింది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై దాడి ఘటన వెనుక బిఆర్ఎస్ పార్టీ ఉందని తెలంగాణ మంత్రులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి చేయించింది బీఆర్ఎస్ పార్టీ నేనని సంచలన ఆరోపణ చేశారు.

కేసిఆర్ ఈ ఘటన పైన ఎందుకు మాట్లాడటం లేదు: భట్టి విక్రమార్క

కలెక్టర్ పై జరిగిన దాడిని బిఆర్ఎస్ పార్టీ ఎందుకు ఖండించలేదని ఆయన ప్రశ్నించారు. దాడులతో రాష్ట్రాన్ని ఏం చేద్దామని అనుకుంటున్నారో చెప్పాలని బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. పది సంవత్సరాలు సీఎం గా పనిచేసిన కేసిఆర్ ఈ ఘటన పైన ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలని బట్టి విక్రమార్క నిలదీశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన అక్కసుతో బిఆర్ఎస్ ఈ తరహా చర్యలకు దిగుతోందని ఆరోపించారు.

బీఆర్ఎస్ పార్టీ బాధ్యతాయుతంగా లేదు

బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ వ్యవహరించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. కేవలం అమాయకులైన ప్రజలను రెచ్చగొట్టి దాడి చేయించి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంటే అడుగడుగున అడ్డుకునే ప్రయత్నం బీఆర్ఎస్ చేస్తుందని భట్టి విక్రమార్క అభిప్రాయం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ నీచమైన కుట్రలు

కొడంగల్ లో ఫార్మ విలేజ్ ద్వారా పారిశ్రామిక అభివృద్ధికి ప్లాన్ చేస్తున్నామని చెప్పిన ఆయన గ్రామీణ ప్రాంతాలకు కూడా అభివృద్ధిని విస్తరింప చేయాలనే ఉద్దేశంతోనే అక్కడ ఫార్మా విలేజి ఏర్పాటు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. తాము ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఈ విధంగా వ్యవహరించలేదని కానీ బీఆర్ఎస్ నీచమైన కుట్రలు చేస్తూ రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు.

భూములు కోల్పోయే వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ

ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల కోసం పోరాటం చేయొచ్చని కానీ ఆ పద్ధతి బీఆర్ఎస్ కు లేదన్నారు. పారిశ్రామిక అభివృద్ధి సాధిస్తే తప్ప ప్రపంచంతో పోటీ పడలేదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇక ఫార్మా విలేజ్ లో భూములు కోల్పోతున్న రైతుల బాధ తమకు తెలుసని పేర్కొన్న ఆయన భూములు కోల్పోయే వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తున్నామని వెల్లడించారు.

మీకోసం అమాయక ప్రజలు బలి కావాలా?

గతంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలోనూ అమాయక ప్రజలను రెచ్చగొట్టారని మండిపడ్డారు. మీకోసం అమాయక ప్రజలు బలి కావాలా అంటూ భట్టి విక్రమార్క ప్రశ్నించారు. దాడి ఘటన పైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పై దాడి చేసిన వారి కాల్ డేటాను తీస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## కులగణనతో ఏ ఇబ్బంది ఉండదు, ఎవరి రిజర్వేషన్లు తొలగించం

మొదటి పేజి తరువాయి

డీఎస్సీ ద్వారా 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేశామన్న సీఎం.. అన్ని వర్సీటీలకు వీసీలను నియమించామని చెప్పారు. రూ. 650 కోట్లతో పాఠశాలలను బాగు చేస్తున్నామని, పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఎల్బీ స్టేడియంలో గురువారం బాలల దినోత్సవం సందరర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. 'తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యార్థులే బాగస్వాములు. కలుషితమైన ఆహారం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు. కలుషితమైన ఆహారం పెడితే కఠిన చర్యలు తీసుకుంటాం. నాసిరకం భోజనం పెట్టిన వారితో ఊచలు లెక్కపెట్టిస్తాం. నాణ్యమైన బోజనాన్ని విద్యార్థులకు అందించాలి.సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తున్నాం. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం. మసాయిపేటలో రైలు ఢీకొన్న ఘటనలో 30 మంది పిల్లలు చనిపోతే కనీసం పరామర్శించలేదు. ప్రభుత్వం అంటే ప్రజలకు అందుబాటులో ఉండాలి. గత ప్రభుత్వంలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. గత పదేళ్లలో 5 వేలకు పైగా పాఠశాలలు మూతపడ్డాయి. పాఠశాలల మూసివేతతో విద్యకు పేదలు దూరమయ్యారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే కుల గణన జరగాలి. కేంద్రం మెడలు వంచి కుల గణన జరిపి రిజర్వేషన్లు తీసుకొస్తాం. కుల గణనతో ఎవరి రిజర్వేషన్లు తొలగించం. కులగణనతో ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. పథకాలు తీసేయడానికి సర్వే చేయడం లేదు. కులగణన మెగా హెల్త్ చెకప్ లాంటిది. కుల గణన సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు పెంచడం కోసమే. జనాభా ఆధారంగా రిజర్వేషన్లు రావాలంటే కులగణన జరగాలి కొందరు కులగణనపై తప్పుడు ప్రచారం చేస్తున్నాను. కులగణను అడ్డువచ్చే ద్రోహులను సమాజంలోకి రానివ్వొద్దు. పదేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నాం. సర్టిఫికెట్లు ఉంటే ఉద్యోగాలు రావు.. స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తున్నాం. చదువులోనే కాదు.. క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలి.' అని సీఎం రేవంత్ తెలిపారు.

## పొన్నూరులో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



పొన్నూరు నవంబర్ 14. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరులో గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయని గ్రంథాలయాధికారి జి కృష్ణమోహన్ మీడియాకు తెలిపారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఆటల వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తామని కృష్ణమోహన్ తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలను స్థానిక ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేష్ కుమార్ ప్రారంభించారు. ముందుగా బాలల దినోత్సవం సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంచిపెట్టారు.

## మంగూరి మహేష్ బాబు గారి జయంతి సందర్భంగా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాజకులకు భోజనం పంపిణీ



నవంబర్ 14 పొదిలి జనం రిపోర్టర్ : నెల్లూరు వాస్తవ్యులు మంగూరి మహేష్ బాబు గారి జయంతి సందర్భంగా వారి సోదరుడు మంగూరి జగదీష్ బాబు గారు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బోధన్ పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలి డిపోలో మరియు పెద్ద బస్టాండ్ లో మరియు శివాలయం ఆవరణలో తిరుగుతున్న యాచకులకు ఫౌండేషన్ సభ్యురాలు రాధా గారి చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది భోజనాన్ని అందుకున్న యాజకులు భోజనం అందించిన వారికి నిన్ను మనసుతో చల్లగా చూడాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు మరియు రాధ తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవ వేడుక సి యస్ సి శిశు ఆధార్ వి యల్ ఇ రామాప్రభ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలలో బాలల దినోత్సవ వేడుకలు



ఏలేశ్వరం, నవంబర్ 14, జనం రిపోర్టర్: ఏలేశ్వరం మడలం యర్రవరం,3,5,మరియు తిరుమాలి 2 అంగన్వాడీ కేంద్రాలలో వి యం ఆర్ కమ్యూనికేషన్ సి యస్ సి సెంటర్ శిశు ఆధార్ వి యల్ ఇ రామాప్రభ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిత్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నమస్కరించారు. అనంతరం చాచా నెహ్రూ బాలలపై ఉన్న అభిప్రాయాన్ని అంగన్వాడి విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించారు. హ్యాపీ చిల్డ్రన్స్ డే అంటూ అంగన్వాడి చిన్నారులు నినాదాలు చేశారు. వి ఎం ఆర్ కమ్యూనికేషన్స్ ప్రొప్రైటర్ రమాప్రభ చిన్నారులకు చాక్లెట్లు, బిస్కెట్లు,స్లెట్ పెన్సిల్స్,పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు టీ అనంత లక్ష్మి ఎస్ ఎల్ వి నాగమణి, నర్సారత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు

### యర్రవరంలో ఇంటింటికి సభ్యత్వం నమోదులో టిడిపి శ్రేణులు



ఏలేశ్వరం,నవంబర్ 14, జనం రిపోర్టర్ : ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో సభ్యత్వ నమోదులో టిడిపి శ్రేణులు చురుగ్గా పాల్గొంటున్నారు.గ్రామ టిడిపి నాయకులు బస్సా ప్రసాద్, మైరాల కనకారావు,ల ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు. సభ్యత్వం చేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు వివరిస్తూ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇప్పటికే గ్రామంలో అధిక శాతం లో సభ్యత్వాలు నమోదు అయ్యాయని తెలుపుతూ గ్రామంలో 2000 మంది సభ్యత్వాలు చేసే దిశగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని ఈ సందర్భంగా నాయకులు బస్సా ప్రసాద్,మైరాల కనకారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు



## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



ఏలేశ్వరం, నవంబర్ 14,జనం రిపోర్టర్: ఏలేశ్వరం స్థానిక గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ పాలకుడు కవికొండల సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఈ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే రాజశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ కే బాబ్జి, తెలుగు అధ్యాపకులు డాక్టర్ వి. కనకరాజు, విశ్రాంతి అధ్యాపకులు చెన్నాప్రగడ స్వచ్ఛ గాంధీ,ఏబీవీ ప్రసాద్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని ప్రతి గ్రామంలో ఉండవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని, ప్రజలు విజ్ఞానవంతులును చేయడమే గాక స్వాతంత్రోద్యమ స్ఫూర్తికి ప్రజల్లో పెంపొందించడానికి గ్రంథాలయాలు ముఖ్య పాత్ర వహిస్తాయని వారు అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు శ్రవణం, మనం, లికితం చదవడం వంటి మొదలగు ప్రక్రియలు అలవర్చుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలు తిరస్కరించినా..... వైసీపీ తీరు మారలేదు.....!

### అదే అబద్ధాలు... అవే ఆరోపణలు

### వైసీపీ నాయకుల విమర్శలపై... మహేష్ ఫైర్



రేపల్లె నవంబరు 14 జనం రిపోర్టర్ : ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు వ్యతిరేకంగా పాలన చేయడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ గుర్తుచేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ. వైసీపీని ప్రజలు తిరస్కరించినా.. నాయకుల తీరు ఏ మాత్రం మారలేదని అన్నారు. వైసీపీ నాయకులు ఏర్పాటుచేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదం గా ఉందన్నారు.వైసీపీ కార్యకర్తలపై, నాయకులపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి కక్షపూరితంగా వ్యవహరిస్తుందని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఐదు నెలలు వెనక్కి వెళ్లి చూస్తే వైసిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన వ్యవహారాలు, పెట్టిన కేసులు అక్రమాలు, అన్యాయాలు ఎంత ఘోరంగా ఉన్నాయో ప్రజలు తెలుసుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసు నమోదు చేసి, అన్యాయంగా జైల్లో వేయడం రాజకీయ కక్షపూరిత చర్య కాదా అని ప్రశ్నించారు. కూటమి నాయకుల పైన వారి కుటుంబ సభ్యుల పైన అనరాని మాటలతో అసభ్యకర రీతిలో సోషల్ మీడియా ద్వారా పోస్టులు పెట్టినవారిని వదిలేయ్యాల అని అన్నారు. అప్పటి మంత్రులు టిడిపి నాయకులు కార్యకర్తలపై బూతులతో చెలరేగిపోయినప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. ఈరోజు ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారు అనే విషయాన్ని గమనించకుండా ఇష్టం వచ్చినట్లు కూటమి ప్రభుత్వంపై అనాగరికులుగా విమర్శలు చెయ్యటాన్ని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలతో ప్రజలు మోసపోయారని మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఐదు నెలల పాలనాకాలంలో సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా ఇప్పటికే దీపం పథకం అమలు చేశామని రైతులకు నష్టపరిహారం, మెగా డీఎస్సీతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా అన్న క్యాంటీన్ ఏర్పాటు, అవ్వా తాతలకు రూ.4000 పించన్, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేశామన్నారు. మరో మూడు పథకాలు తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి ఉచిత బస్సు ప్రయాణం జనవరికి ప్రారంభమవుతాయని తెలిపారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పుడు ఏడు నెలల తర్వాత అమ్మవడి వేశారని గుర్తు చేశారు. వైసీపీ నాయకులకు అబద్ధాలు పదేపదే సిగ్గు లేకుండా చెప్తారని విమర్శించారు. సిగ్గు లేకపోయినా కనీసం మనస్సాక్షికైన సిగ్గుందా అని ప్రశ్నించారు. మేనిఫెస్టోని జగన్ బైబిల్, ఖురాన్, భగవద్గీతలతో సమానంగా చూశారని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి బైబిల్, ఖురాన్, భగవద్గీతలకు విరుద్ధంగా ప్రవర్తించారు కాబట్టే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని విమర్శించారు. ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చమని చెప్పుకుంటున్న వైసీపీ నాయకులు పోలవరం పూర్తయ్యాకే ఎన్నికలకు వెళతామన్నారు ఏం చేశారని ప్రశ్నించారు సంపూర్ణ మద్యపాన నిషేధం అన్నారు కానీ ప్రభుత్వం మద్యం షాపులు తెరిపించి అక్రమ సంపాదన మూట కట్టుకున్నారని దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ వారం రోజుల్లో రద్దు చేస్తామని హామీలు ఇచ్చి ఐదు సంవత్సరాల పాలనలో సిపిఎస్ రద్దు చేశారా అని ప్రశ్నించారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు చేసిన అన్యాయాలు అరాచకాలు దౌర్జన్యాలు వేధింపులతో కూటమిని ప్రజలు బలపరిచారని, జగన్ ను ఏకాకిని చేశారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డిని సమాజం ఎప్పుడో ఒంటరిని చేసిందని పాలనకు పనికిరాడు అని 11 సీట్లకు పరిమితం చేశారని విమర్శించారు. 11 సీట్లు ఇచ్చిన ప్రజల కోసం అసెంబ్లీలోకి వెళ్లి ప్రజా సమస్యలపై మాట్లాడాలని తెలిపారు. 2019 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ రెండు చోట్ల ఓడిపోయినప్పటికీ ప్రజల్లోకి వెళ్లి మీ అరాచక ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ నన్ను ఒక్కడినే గెలిపించిన మీకోసం పోరాడే వాడినని బ్రతిమలాడుకున్న సంఘటనలను గుర్తు చేశారు. ప్రజా సమస్యలు, సంక్షేమం కోసం రాజకీయ పార్టీలు నడుపుతున్నారా లేక హింసను ప్రోత్సహించేందుకు పార్టీలు నడుపుతున్నారా అని ప్రశ్నించారు. రాజకీయాలలో ప్రజల మన్ననలు పొందాలి కానీ దౌర్జన్యాలు, అరాచకాలు చేయడం సబబు కాదన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజాభీష్టానికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకొని సూపర్ పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికతో ముందుకు వెళుతుందని తెలిపారు. కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు ఈపూరి సురేష్, మలిశెట్టి సాయి,పేరంశెట్టి వాసు, అల్లంశెట్టి గోవర్ధన్, పరిశా పవన్ కళ్యాణ్, భూపతి కోటి తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ వేరుశెనగ విత్తన ప్రక్రియ నమోదు



జనం రిపోర్టర్: నవంబర్ 15 గుడిబండ: రైతు సేవా కేంద్రాలలో సబ్సిడీ వేరుశెనగ విత్తన కోసం నీటి ఆధారం,బోర్,బావులు,ఉన్న రైతులు శుక్రవారం నుండి రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవలసినదిగా ఒక బస్తా 30 కిలోల పూర్తి ధర - 2880 సబ్సిడీ - 1140రైతు కట్టవలసినది - 1740ఒక రైతుకు కనిష్టంగా ఒక బస్తా గరిష్టంగా 3 బస్తాల వరకు ఇవ్వడం జరుగుతుంది.రైతులు వేరుశనగ నమోదు కోసం ఆధార్ కార్డు పొలం పాస్ బుక్ మరియు రైతు పొలంలో ఉన్న బోరు బావి లేదా గొట్టపు బావికి సంబంధించిన కరెంట్ బిల్లు.తీసుకెళ్లి రైతు సేవ కేంద్రంలో వేరుశనగ విత్తనం కోసం నమోదు చేసుకోవాలని రైతులకు ఎ వో వీరనరేష్ తెలియజేశారు

## రాష్ట్రంలో అధిక ధరలను తగ్గించాలి




రేపల్లె నవంబర్ 14 జనం రిపోర్టర్ : సిపిఎం ప్రజాపోరులో భాగంగా అధికధరలను తగ్గించాలని తాహసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నాలో.. సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ డిమాండ్ చేశారు గురువారం స్థానిక తాలూకా ప్రాంగణంలో ప్రజాపోరు కార్యక్రమంల్లో ధరలు పెంపదలను నిరసిస్తూ కరపత్రాలు పంపిణీచేసి, ఆనంతరం తాహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి తాహసిల్దార్ మోర్ల.శ్రీనివాసుగారికి వినతిపత్రం అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు మాసాల కాలంలో పెద్ద ఎత్తునా నిత్యఆవసర ధరలుపెరిగినవి,ఒక పక్కన వరదలుతో,ఉపాధిపనులు లేక, నిరుద్యోగం సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, కూరగాయల దగ్గర నుండి పప్పు,నూనె ధరలు పెరుగుతూనే ఉన్నాయి.మేము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచము అని చెప్పినా ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం ట్రూ అప్ పెరుతో విద్యుత్ భారాలను ప్రజలమీద మోపింది,ఇసుకధరలు తగ్గిస్తామని ప్రకటనలు ఇచ్చినప్పటికీ పూర్తిస్థాయిలో ఇసుకధరలు తగ్గలేదు,మద్యం ధరలు తగ్గించామని నాణ్యమైన మద్యం ఇస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం మద్యంధరలు కాదు,ప్రజలకు నిత్యవసర వస్తువులధరలు, విద్యుత్,ఇసుక లాంటి ధరలు తగ్గించి అందచేయాలని అన్నారు.అదేవిధంగా మేము అధికారంలోకి వస్తే పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్లస్థలాలు ఇస్తామని ప్రకటించిన విధంగా ఇళ్ల స్థలాలు ఇవ్వటం కోసం ప్రభుత్వం పూనుకోవాలని,రాష్ట్రంలో రైతాంగం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం ప్రజాసంఘాలు నేతలు కె.ఆశీర్వాదం,కేవీ.లక్ష్మణరావు,బి.ఆగస్టిన్,జి.దానియేలు,కే.నాంచారమ్మ,కే. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట

### అర్చకుల వేదమంత్రాలతో,సన్నాయి వాయిద్యాలతో అంగరంగ వైభవంగా మహోత్సవము జరిపారు



ఏలేశ్వరం, నవంబర్ 14, జనం రిపోర్టర్: ఏలేశ్వరం మండలంలోని పెద్దనాపల్లి గ్రామంలో సర్వాంగ సుందరంగా పునర్నిర్మించిన గ్రామదేవత శ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం పురోహితులు సురేష్ శర్మ ఆధ్వర్యంలో బుధవారం విఘ్నేశ్వర పూజ,శాంతి హోమం మొదలగు కార్యక్రమాలతో అర్చకుల వేదమంత్రాలతో,సన్నాయి వాయిద్యాలతో అంగరంగ వైభవంగా ప్రారంభించారు.అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సుమారు 8 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బుద్ధ సూర్య ప్రకాష్,ఎంపీటీసీ బుద్ధ సత్యవతి ఈశ్వరరావు,బుద్ధ నాగభూషణరావు,బుద్ధ సన్యాసి బాబు,బుద్ధ కృష్ణ బాబు,కెనరా బ్యాంకు మేనేజర్ పెదకంశెట్టి గోవిందరావు ఆహ్వానం వరకు వివిధ జిల్లాల నుండి నాయకులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బుద్ధ సూర్య ప్రకాష్, బుద్ధ కృష్ణబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహాయ సహకారాలతో పాటు గ్రామాల్లో ఉన్న అన్ని దేవాలయాల కమిటీలు,చిన్ననాటి స్నేహితుల సహకారంతో,మరీ ముఖ్యంగా గ్రామ ఆడపడుచుల సహకారంతో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు వారు తెలిపారు.ఆలయ శిల్పి ఆడారి వీరబాబుని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర గౌరీ సంఘ సభ్యులు బుద్ధ శివాజీతో పాటు కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి,జనసేన ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకటరావు,శిలపరశెట్టి వెంకన్నబాబు,నల్లమిల్లి కృష్ణ బాబు,వేగి వీర ప్రభాకర్,పెంటకోట మూర్తి,దాడి చిన్న బుజ్జి,పెంటకోట శ్రీరాములు,చదరం చంటిబాబు,కాళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బృందావన్ గార్డెన్ లోని ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు



రేపల్లె నవంబర్ 14 జనం రిపోర్టర్: భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పురస్కరించుకొని బృందావన్ గార్డెన్ లోని ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటేయా.. తొలుత జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఏర్పాటుచేసిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ పి కృష్ణ శ్రవంత్ మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కు చిన్నారులు అంటే ఎంతో మక్కువ అని ఖాళీ సమయంలో చిన్నారులతో ఆటలాడుతూ కాలం గడిపే వారిని తెలియజేశారు చిన్నారుల పట్ల జవహర్ లాల్ నెహ్రూ నేటి పౌరులుగా తీర్చిదిద్దపడతారని చెప్పే వారన్నారు నెహ్రూకు గులాబీ పూలన చిన్నారులన్న ఎంతో ఇష్టమని తెలియజేశారు అందుకే ప్రతి నవంబర్ 14వ తేదీ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలాల దినోత్సవ వేడుకలుగా జరుపుకోవాలని భారత దేశ పౌరులు నెహ్రూ కి ఇచ్చే నివాళి అని ఆయన కొనియాడారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి పాఠశాల డైరెక్టర్ విజయభాస్కర రెడ్డి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఫ్రాన్సిస్ రెడ్డి ప్రిన్సిపాల్ అమీనా బేగం ఇన్చార్జి బొడ్డు మనోజ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణకు అభినందనలు



రేపల్లె నవంబర్ 14 జనం రిపోర్టర్ : అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన బొమ్మిడి రామకృష్ణకు అభినందనలు వెల్లువెత్తాయి . గురువారం నిజాంపట్నంలో బొమ్మిడి రామకృష్ణారావు పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగానిజాంపట్నం టిడిపి సీనియర్ నాయకుడు మరియు స్వర్ణాంధ్ర ఫిషింగ్ బోటు ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు బొమ్మిడి రామకృష్ణ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట్ యాదవ్, మరియు అడవుల దీవి టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ సొంటి శ్రీనివాసరావు, కూచిపూడి మోహన్ రావు, మోర్ల రాంప్రసాద్, బెల్లంకొండ శ్రీనివాసరావు, గురువారం నిజాంపట్నం పార్టీ కార్యాలయంలో రామకృష్ణ ని పూల దండలు, దృశ్యాలవాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## బాపట్ల జిల్లా చెరుకుపల్లిలో నేషనల్ హైవే మోసం



రేపల్లె నవంబర్ 14 జనం రిపోర్టర్: చెరుకుపల్లి గ్రామ పంచాయతీ హైవే రోడ్డు ప్రక్కన ఉన్న స్థలములో రిజిష్టరు కాబడి గ్రౌండ్ ఫ్లోర్లో కిరాణా షాపు, ఫస్ట్ ఫ్లోర్లో ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్న వారిపై అదే గ్రామంలో నివసిస్తున్నటువంటి దత్తు మురళి (గొల్లపూడి మురళీకృష్ణ ప్రసాద్)అనే వ్యక్తి చేతిలో పూర్తిగా మోసపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు హైవే అధికారులు నాకు బాగా తెలిసిన వారిని హైవే అధికారంతో మాట్లాడి మీకు అమౌంట్ అధిక మొత్తంలో ఇప్పిస్తానని అందుకుగాను ఐదు లక్షలు తనకు ఇస్తే హైవే అధికారుల నుంచి 10 లక్షలు ఇప్పిస్తానని, మరియు 10 లక్షలు తనకు ఇస్తే 20 లక్షలు హైవే అధికారుల ద్వారా వారి వారి అకౌంట్లో జమ చేపిస్తానని గొల్లపూడి మురళి కృష్ణా ప్రసాద్ నమ్మబలికి వారి దగ్గర నుంచి అధిక మొత్తంలో నగదు వసూలు చేశారని మరియు అదే విధంగా హైవే ప్రక్కన తమ షాపులకు అడ్డుగా ఉన్నటువంటి ఐరన్ డ్రిల్స్ ను తొలగించేందుకు మరి కొంతమంది దగ్గర అధిక మొత్తంలో నగదు తీసుకున్నారని ఎన్ని నెలలు గడిచిన వారి పని పూర్తి చేయకపోగా నాకు అసలు అమౌంట్ ఇవ్వలేదని మీకు దిక్కున చోట చెప్పుకోండి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు కన్నీరు మున్నీరయ్యారు. నమ్మించి మోసం చేసే ఇలాంటి మోసగాళ్లను కఠినంగా శిక్షించి తమరు వద్ద నుంచి తీసుకున్నటువంటి అమౌంట్ను ఇప్పించాలని కోరుతూ బాపట్ల జిల్లాలోని ఎస్పీ గారిని కలిసి తమ ఆవేదనని తెలియపరచుకున్నారు.

## రామగుండం ను "మధుమేహం" రహిత నగరం గా
# తీర్చిదిద్దడానికి అందరం కలిసి కృషి చేద్దాం.....
### నగర మేయర్ బంగి అనిల్ కుమార్...




రామగుండం /**నవంబర్ 14(జనం రిపోర్టర్):** రామగుండం ను "మధుమేహం" రహిత నగరం గా తీర్చిదిద్దడానికి అందరం కలిసి కృషి చేద్దామని నగర మేయర్ బంగి అనిల్ కుమార్ , ఎ సి పి మడత రమేష్ పిలుపునిచ్చారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం పురస్కరించుకొని, గురువారం లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో లక్ష్మీ నగర్ రీగల్ షూ మార్ట్ నుండి నగర పాలక సంస్థ కార్యాలయం వరకు 2 కె రన్ నిర్వహించారు. అనంతరం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు.



ఆరోగ్యకరమైన అలవాట్లు , వ్యాయామం , క్రమం తప్పని ఔషధ సేవనం మధుమేహాన్ని నియంత్రించవచ్చని మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. "మధుమేహం" బారిన పడకుండా ముందు నుంచే జాగ్రత్త పడాలని సూచించారు. ఎ సి పి మడత రమేష్ మాట్లాడుతూ.. రామగుండం నగరాన్ని మాదక ద్రవ్యాల రహిత నగరంగా తీర్చిదిద్దడానికి పోలీస్ యంత్రాంగం కృషి చేస్తున్నదని అన్నారు. మాదక ద్రవ్యాల ఉనికి , రవాణా కు సంబందించి ఏదైనా సమాచారం తెలిస్తే పోలీస్ శాఖకు అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోదావరి ఖని వన్ టౌన్ సి ఐ ఇంద్రసేనా రెడ్డి , లయన్స్ క్లబ్ ప్రతినిధులు మల్లిఖార్జున్ , బంక రామస్వామి , చంద్రమౌళి , రాజేందర్, వీరేశం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రామగుండం శాఖ అధ్యక్షులు క్యాస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు జీవితంలో ఎదురయ్యే
## గెలుపు ఓటముల సారాంశాన్ని నేర్పిస్తాయి
### జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ (దిశా) కమిటీ మెంబర్ "వడ్ల నందు"..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవంబర్ 14 (జనం రిపోర్టర్): వికారాబాద్ అనంతగిరిపల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన 10%వ్వ% జోనల్ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులకు బహుమతులు మరియు క్రీడా పరికరాలు డొనేట్ చేసిన వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ "వడ్ల నందు" ని పాఠశాల సిబ్బంది సన్మానించి, ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులను ఉద్దేశించి వడ్ల నందు మాట్లాడుతూ...అట్టడుగు స్థాయి నుండి వచ్చిన విద్యార్థులు మంచి అలవాట్లు అవలంబించుకొని ఉన్నతమైన విద్యను అభ్యసించి అనుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి, మా శారద హాస్పిటల్ డైరెక్టర్, జిల్లా దిశా కమిటీ సభ్యులు డాక్టర్ రాజశేఖర్, మాజీ సర్పంచులు యాదగిరి, ఆనంద్ పీటి చందర్, వైస్ ప్రిన్సిపల్ జేజే ప్రవీణ్ కుమార్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి ఉన్నత ఫలితాలు సాధించాలి
### ప్రిన్సిపాల్ శాంతారాం కర్ణ



హసన్ పర్తి మండలం నవంబర్ 14 జనం రిపోర్టర్: వరంగల్ నగర పరిధిలోని హసన్ పర్తి 66వ డివిజన్ లోని సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల యందు బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ వేడుకల కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరైనారు.వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు కాబట్టి విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని దేశానికి సేవ చేయాలని కోరినారు ఈ రోజుల్లో పిల్లలు టీవీలకు,స్మార్ట్ ఫోన్లకు, అలవాటు పడి చదువును నిర్లక్ష్యం చేస్తూ అనేక చెడు వ్యసనాలకు గురవుతున్నారని మన సుజాత విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో అనేక పర్యావరణహిత కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపినారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాం కర్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము మన పాఠశాలలో ఘనంగా నవంబర్ 14 బాలల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని గతంలో ప్రభుత్వం నిర్వహించిన సృజనోత్సవ కార్యక్రమాల్లో మన పాఠశాల విద్యార్థులు పాల్గొని జిల్లా రాష్ట్ర స్థాయిలో అనేక బహుమతులు సాధించడం జరిగినదని తెలిపినారు.



పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు సహ పాఠ్య అంశములు క్రీడలకు ప్రాధాన్యమిస్తూ విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతున్నామని ముఖ్యఅతిథి చెప్పినట్లుగా సెల్ఫోన్లకు టీవీలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టి ఉన్నత ఫలితాలు సాధించాలని విద్యార్థులకు ఉద్బోధించినారు. అనంతరము విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ వెంకట్,ఈ ప్రవీణ్,అచ్యుత్, పి వెంకటేశ్వర్లు, రాధాకుమారి, సబిహా, వై అరుణ, పి సుధారాణి,సిహెచ్ సంధ్యారాణి, సిహెచ్ సుచిత్ర, ఎస్ సంధ్య,గీత,ప్రవళిక భవాని,దేవిక, లావణ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం ఆధ్వర్యంలో
## ఐఎన్టియుసి ఆర్జీ-1 జనరల్ బాడీ సమావేశం....




/**నవంబర్ 14(జనం రిపోర్టర్):** బుధవారం స్థానిక గోదావరిఖని లో జరిగిన ఆర్జీ-1 జనరల్ బాడీ సమావేశం లో ముఖ్య అతిథిలుగా హాజరైన రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధన యూనియన్ బలోపేతం కోసం ప్రతి ఒక్క నాయకులు పని చేయాలని కోరారు.తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడిన తరువాత పెండింగ్ లో వున్న అనేక హక్కులు సాధించామని అన్నారు. ముఖ్యంగా కార్మికుల సమిష్టి కృషి ఫలితంగా ఎన్నడూ లేని విధంగా అత్యధిక ఉత్పత్తి , లాభాలు సాధించటమే కాకుండా కార్మికుల కోసం డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35-40 ఏళ్ల పెంపు , రామగుండం లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ , 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్లు , ఒడిసా లో నైని ప్రాజెక్టు నిర్మాణం , స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటు , కోటి రూపాయల ప్రమాద భీమా , స్థానికులకే 80% ఉద్యోగాలు , సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం, బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకం వంటి అనేక కార్యక్రమాలు చెప్పటామని, సింగరేణి కార్మికులకు గతంలో కన్నా ఎక్కువ 796 కోట్లు లాభాలు ఇవ్వటం తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , గౌరవం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ల కృషి ఫలితంగా కాంట్రాక్టు కార్మికుల కి కూడా లాభాలలో నుండి 5000 రూపాయలు ఇప్పించామని, అలాగే భవిష్యత్ లో కూడా రామగుండం లో 1000 క్వార్టర్లు తో గేటెడ్ కమ్యూనిటీని తరహా నిర్మాణాలు చేపడతామని, అలాగే కార్మికుల చిరకాల వాంఛ అయినా అలవెన్స్ మీద ఐటీ మినహాయింపు, సొంత ఇంటి కళ వంటి వాటి అమలు పై కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-1 బ్రాంచ్ నుండి 400 మంది హాజరు కాగా నాయకులు ధర్మపురి, వంగ లక్ష్మిపతి గౌడ్, వడ్డేపల్లి దాస్, వికాస్ కుమార్ యాదవ్, కొత్త సత్యనారాయణ రెడ్డి ,ఆరేపల్లి శ్రీనివాస్, గడ్డం కృష్ణ , పోచయ్య , గంద్ర దామోదర్, సమ్మయ్య యాదవ్, అన్వేష్, శారద, మల్లికార్జున్, జగన్మోహన్, గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్, బేబీ శ్రీనివాస్ , మండ రమేష్, పుట్ట రమేష్ , సంపత్, ఆంజనేయులు, సిరిపురం నర్సయ్య, రాజేశం, సదానందం, అశోక్, మురళి, ఆంజనేయులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షా సైనిక్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం



గుడిబండ /**నవంబర్ 14(జనం రిపోర్టర్):** మండల కేంద్రంలో వర్షా సైనిక్ స్కూల్ నందు జోహార్ లాల్ నెహ్రూ జన్మదిన,సందర్భంగా, జాతీయ,బాలల,దినోత్సవం,ఘనంగా,నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, (ఈనాడు) రిపోర్టర్ ఏ.షబ్బీర్,షఫీ వుల్లా పాల్గొని నెహ్రూచిత్రపటానికి, పూలమాలవేసి, కార్యక్రమాన్ని ,ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్య క్రమశిక్షణ ఎంతైనా అవసరం అన్నారు అనంతరం ఆటల పోటీలు గెలుపొందిన.విద్యార్థులకు, బహుమతులు, అందజేశారు,పాఠశాల,కరెస్పాండెంట్ ఉపాధ్యాయుల, బృందంతో కలిసి అతిథులను పూలమాలతో సత్కరించారు.

## పంచాయతీలోని పనులు ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలి




రేపల్లె /**నవంబర్ 14(జనం రిపోర్టర్):** నగరం మండలం మండలంలోని పంచాయతీల ప్రజా ప్రణాళిక ద్వారా గ్రామ స్వరాజ్యం వస్తుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి శ్రీనివాసరావు అన్నారు.గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జి పిడి పీ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల్లోని మౌలిక సదుపాయాల కల్పన కార్యక్రమంపై ఆయన శిక్షణ కార్యక్రమంలో నిర్వహించారు 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. 15వ సంఘం ఆర్థిక నిధులు విధి విధానాలు అంశాలపై మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రామ ఐక్య అధ్యక్షులు వివరించారు . ఈ జిపిడిపీ శిక్షణ కార్యక్రమంలో టి ఓ పి లు వై రాంబాబు ఎం జోగేంద్ర తదితరులు పాల్గొన్నారు...

## గచ్చిబౌలి డివిజన్ లో మౌలిక వసతుల కల్పన కు నిధులు మంజూరు చేయాలి అని ఎమ్మెల్యేని కోరిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 14.(జనం రిపోర్టర్) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ చెందిన సీనియర్ నాయకులు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఆధ్వర్యంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ.ని వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన సి సి రోడ్డు,యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని,మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. కోరారు.దీనికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. సానుకూలంగా స్పందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని,గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన



రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని.దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ. తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గోపనపల్లి తండా వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీరాములు, సీనియర్ నాయకులు రాజు నాయక్, శ్రీనివాస్, రఘురాం రెడ్డి,కట్టెల శ్రీను, శ్రీనివాస్, మురళీ మోహన్ చౌదరి, రమేష్,నరేందర్ యాదవ్, యేసు దాస్ కలియ నాయక్, కృష్ణ, ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

## అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో
## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



చొప్పదండి, జనం రిపోర్టర్, నవంబర్ 14: చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో, గురువారం నెహ్రూ జయంతిని పురస్కరించుకొని, పాఠశాలలో చిన్నారి విద్యార్థిని, విద్యార్థులుబాలల దినోత్సవ వేడుకలనుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులుసుపరిపాలన సందర్భంగా, వివిధ వేషాధారణ, పలు సాంస్కృతి కార్యక్రమాలను,నిర్వహించి పలువురిని అలరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు, ప్రధానోపాధ్యాయులు తమ్మడి శ్రీమతి, ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగులపై దాడులు చేస్తే ఊరుకునేది లేదు..!!
### కలెక్టర్ పై దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలతో నిరసన..!!
### టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎం. శివకుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవంబర్ 14 (జనం రిపోర్టర్): అధికారుల పై దాడులు చేస్తే ఊరుకునేది లేదని, దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎం. శివకుమార్ అన్నారు.వికారాబాద్ జిల్లా లగచర్ల లో జిల్లా కలెక్టర్ పై దాడికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నల్ల బ్యాడ్జిలలో నిరసన తెలుపాలని రాష్ట్ర జేఏసి చైర్మన్ మారం జగదీశ్వర్, టిఎన్జీఓఎస్ రాష్ట్ర పిలుపు మేరకు గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఏం శివకుమార్ మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్ పై దాడికి నిరసన గా 4 రోజులుగా ఉద్యోగులందరూ మధ్యాహ్న సమయంలో నిరసనలు తెలుపుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రికి కృతజ్ఞత తెలుపుతునామని,దాడి సంఘటనను తీవ్రంగా తీసుకొని వెంటనే దాడికి పాల్పడిన వారిని అందరినీ అరెస్టులు చేశారన్నారు. రాష్ట్రంలో ఉన్న పోలీస్,జిల్లా పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జిల్లా కలెక్టర్ మంచి మనసుతో దాడి జరగలేదని చెప్పారని,ఇతర శక్తులు దాడికి పాల్పడ్డారని,అంత మన రైతులే అని చెప్పారన్నారు.మునుముందు దాడులు జరగకుండా కఠిన చట్టాలను అమలు చేయాలని సూచించారు.దాడులు చేస్తే మన యూనియన్ నుంచి తప్పక ఖండిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అజ్మత్ పాషా,జిల్లా కోశాధికారి రమేష్, జాయింట్ సెక్రటరీ హీరలాల్, తాలూకా ప్రెసిడెంట్ మల్లేశం, పరిగి తాలూకా ప్రెసిడెంట్ వెంకటేష్, క్లాస్ ఫోర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, పెన్షనర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తదితర జిల్లా కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు.

## వీణాధరి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



చొప్పదండి/**నవంబర్ 14(జనం రిపోర్టర్):** చొప్పదండి మండల కేంద్రంలోని వీణాధరి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో మాజీ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను పోషించి తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించి తమ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ పండిట్ జోహార్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. తదనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా, కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ....బాలల దినోత్సవ ప్రాముఖ్యతను, బాలల హక్కులను గురించి తెలియజేశారు అంతేకాకుండా విద్యార్థులను ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయునితోపాటు ఉపాధ్యాయులు ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణ రెడ్డి, సరిత, దివ్య, శ్రీనివాస్, దీపిక, సాహితీ, అనూష, తేజ, సువర్ణ, లక్ష్మీ మాల, సౌమ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇంటి. ఇంటి సర్వేను సందర్శించిన ఎంపీడీవో



హసన్ పర్తి మండలం /**నవంబర్ 14(జనం రిపోర్టర్):** హసన్ పర్తి మండల పరిధిలోని నాగారం, పెంబర్తి ,సూదనపల్లి,సుబ్బయ్య పల్లి గ్రామపంచాయతీ గ్రామాలలో గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక , ఆర్థిక ,విద్యా ,ఉపాధి ,రాజకీయ,కుల సర్వే, ఇంటింటి కుటుంబసమగ్ర సర్వే ను,అకస్మాత్తుగా హసన్ పర్తిఎంపీడీవో జే ప్రవీణ్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వేసిన స్టిక్కరులను పరిశీలించి సర్వేకు సంబంధించిన ప్రొఫార్మాను పరిశీలించారు. సర్వే లక్ష్యాలను నెరవేర్చే బాధ్యత ఎన్యుమరేటర్లపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జే ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పరకాల హేమలత, ఎన్నిమరేటర్ చాతల్ల సదానందం, నాగారం, సుదన్ పల్లి,సుబ్బయ్య పల్లి, ఎలిమినేటర్లు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి ఎన్నికలు పై అవగాహన సదస్సు.
### కాకినాడ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు అధ్యక్షతన




ఏలేశ్వరం,నవంబర్ 14,జనం రిపోర్టర్: ఏలేశ్వరం ప్రతిపాడు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి ఎన్నికలకు రంగం సిద్ధమైనట్లు కాకినాడ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక షిరిడి నగర్ లో ఉన్న శిరిడినగర్ లో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయం సంఘటన పర్వ్(బూత్ స్థాయి ఎన్నికలు)పై అవగాహన సదస్సును రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి మట్ట మంగరాజు అధ్యక్షతన అవగాహన సదస్సును ఉమ్మిడి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా 23 లక్షలు నమోదు చేయడం రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా జరిగిందన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రావు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో 15 వేల పైచిలుకు పైగా సభ్యత్వాలను ద్వారా నమోదు చేయడం జరిగిందన్నారు.ఇందులో ఒక్క ఏలేశ్వరం మండలంలోని అర్బన్ రూరల్ కలిపి ఎనిమిది వేల పైచిలుకు పైగానే ఆన్లైన్ సభ్యత్వాలను నమోదు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రానున్న వారం రోజుల్లో బూత్ స్థాయి ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘటన పర్వ్ (బూత్ స్థాయి ఎన్నికలు) జిల్లా సహాయక కన్వీనర్ కామినేని జయశ్రీ, మండల అధ్యక్షుడు కూరాకుల రాజా, బుక్ ఇంచార్జ్ గొడుగు నల్లబాబు (గరికి నాగు), మండల ప్రధాన కార్యదర్శి బందారు సూరిబాబు, మండల ఉపాధ్యక్షుడు పతివాడ వెంకటేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా
# నెహ్రూ జయంతి వేడుకలు




చొప్పదండి, జనం రిపోర్టర్, నవంబర్ 14: భారతదేశ మొదటి ప్రధాని,భారతరత్న,స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.వారి చిత్ర పటానికి పూలు వేసి అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.వారి హయాంలోనే భారతదేశంలో పంచవర్ష ప్రణాళికలకు రూపకల్పన చేయడంతో పాటు అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమం లో చొప్పదండి కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు, జిల్లా అధికార ప్రతినిధి పేరుమాండ్ల గంగయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి, వొల్లల క్రిష్ణహరి, గుర్రం రమేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, మునిగల సుధాకర్, మావురపు రాములు, మునిగల చందు, మచ్చ రమేష్, దుస కైలసపతి, గుంటీ ఎల్లయ్య, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, పాలూరిప్రసాద్ ,గంగరాజు, అజయ్ బాబు యమ తిరుపతి, టోనీ,శ్రీకాంత్,సురేష్, కొట్టే చంద్రయ్య,తిరుపతి, చిల్ల శంకర్, మస్తాన్,జహంగీర్,ఎండీ రజాక్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు బాలల దినోత్సవ శుభాకాంక్షలు..

## శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 14, (జనం రిపోర్టర్): శేరిలింగంపల్లి డివిజన్ లోగల కొండాపూర్ లోని సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ వారు ఏర్పాటు చేసిన ద్రోనాచార్య ఛాంపియన్స్ లీగ్ -2024 చిల్డ్రన్స్ డే ను పురస్కరించుకుని స్కూల్ ఛైర్మెన్ మరియు ఫౌండర్ లక్ష్మణ్. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రు,చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశేష వేషాధారణలో చిన్నారులు ఆటపాటలతో ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కార్పొరేటర్ షిల్డ్ లను బహుకరించారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాట్లాడుతూ.దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని అందుకు ఆయన పుట్టినరోజు సందర్భంగా చిల్డ్రన్స్ డే ను జరుపుకుంటామని అన్నారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని జోహార్ లాల్ నెహ్రూ. నమ్మారాని, బాలల దినోత్సవం అనేది పిల్లల అమాయకత్వం, ఉత్సకత, శక్తి, ఉత్సాహన్ని జరుపుకునే రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మెన్ తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వి ప్రకాష్, బాస్కెట్ బాల్ కోచ్ పవన్, స్కూల్ డైరెక్టర్ భవాని, ప్రిన్సిపల్స్ జ్యోతిర్ మయి, సుబ్బలక్ష్మి, జయంతి, స్కూల్ స్టాఫ్, విద్యార్థి విద్యార్థినుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# పుస్తక పఠనం అలవర్చుకోండి




నార్పల/నవంబర్ 14(జనం రిపోర్టర్): మండల కేంద్రంలోని గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అధికారిని జీవన గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయాల ప్రాధాన్యత, ప్రయోజనాలను వివరించారు. గ్రంథాలయాలను విద్యార్థులు, నిరుద్యోగులు వినియోగించుకోవాలని కోరారు. పుస్తక పఠనం అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాష, శ్రీవేణి, వేణుగోపాల్, అంగన్వాడీ కార్యకర్త విమల, సీనియర్ పాత్రికేయులు కేఎల్ఎన్ ప్రసాద్, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు విద్యార్థులదే..




నార్పల/నవంబర్ 14(జనం రిపోర్టర్): మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దేశ ప్రప్రథమ ప్రధానమంత్రి పండిత జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ చైర్మన్ ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉందన్నారు. ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరేష్, శివ నాయుడు, మహేష్ నాయుడు, జయచంద్ర నాయుడు, నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## కవి కాకి శత జయంతి వేడుకల్లో " ఆకుల"




నార్పల/నవంబర్ 14(జనం రిపోర్టర్): కవి కాకి కోగిర జై సీతారాం శత జయంతి వేడుకల్లో ఆకుల రఘురామయ్యకు ఘనమైన సన్మానం జరిగింది కవి కాకి కోగిర జై సీతారాం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కోగిర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు జై సీతారాం శత జయంతి వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా జనప్రియ కవి ఏలూరు యంగన్న వ్యవహరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో తానా కవితా పురస్కార గ్రహీత ఆకుల రఘురామయ్య ఆలపించిన "కవికాకి" కవిత అందరి ప్రశంసలు పొందినది. ఈ సందర్భంగా కోగిర జై సీతారాం సేవా ట్రస్ట్ అధ్యక్షులు కోగిర జయచంద్రారెడ్డి, సత్యసాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిల్లి జయచంద్ర చేతుల మీదుగా ఆకుల సన్మానం అందుకున్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అవార్డులను ప్రశంస పత్రాలను
## పొందిన కుమారి ఆకుతోట లక్ష్మీ చందన



హసన్ పర్తి మండలం నవంబర్ 14 జనం రిపోర్టర్: వరంగల్ నగర పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి లోనే సుజాత విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నంత పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న కుమారి ఆకుతోట లక్ష్మీ చందన డాటర్ ఆఫ్ శాంతారామ్ కర్ణ ఆర్వో హసన్ పర్తి సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో నర్సరీ నుండి చదువుతున్న విద్యార్థిని, ఆకుతోట లక్ష్మీ చందన ప్రస్తుతము 10వ తరగతి చదువుతున్నది.ప్రాథమిక స్థాయి నుండి చదువులోనే కాకుండా పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్న సహ పాఠ్య అంశాలలో మరియు అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పర్యావరణ పరిరక్షణ అంశాలు, డ్రాయింగ్ ,పెయింటింగ్ ,పాటలు, వ్యాసరచన, నృత్య ప్రదర్శన, ఒలంపియాడ్ ,కరాటే పోటీలలో పాల్గొని అనేక అవార్డులు సాధించడం జరిగినది. ఈ విధంగా విద్యలోనే కాకుండా అనేక రంగాలలో ప్రతిభాపాటవాలు ప్రదర్శించి ఇద్దరు గవర్నర్లు హర్యానా రాష్ట్ర గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ, మరియు మన తెలంగాణ రాష్ట్ర పూర్వ గవర్నర్ శ్రీమతి డాక్టర్ తమిళసై సౌందర రాజన్ గారలచే ప్రశంసలు అందుకోవడం జరిగినది. మ్యాథ్స్ జీనియస్ వరల్డ్ రికార్డ్, అదే విధంగా అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా వేద విజ్ఞాన సమితి హైదరాబాదు వారు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన బాల రాముడు పెయింటింగ్ కు ప్రథమ బహుమతి సాధించినది. తెలంగాణ ప్రభుత్వము మరియు ఎన్టిపిసి వారు జాతీయస్థాయిలో విద్యుత్ పొదుపు చేయడం అనే అంశంపై నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించి నైనా జైస్వాల్ చే అవార్డు స్వీకరణ, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి సాధించి ప్రస్తుత సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపిఎస్ చే బహుమతి పొందడం జరిగినది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాలలో తయారుచేసిన మట్టి విగ్రహాల ఉచిత పంపిణీలో చురుకైన పాత్ర పోషించినందుకు ప్రముఖ సినీ నటులు బాబు మోహన్ మరియు కుమారి పూనమ్ కౌర్ గారలచే ప్రశంసలు. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పెయింటింగ్ పోటీలో పాల్గొని జిల్లా రెవెన్యూ అధికారి హనుమకొండ గణేష్ గుప్తా చేతుల మీదుగా ప్రథమ బహుమతి పొందినది. అదేవిధంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం,వన మహోత్సవము, జల సంరక్షణ దినోత్సవం, భూగర్భ జలాల పెంపు కార్యక్రమాలు పర్యావరణహిత దీపావళి, హోలీ పండుగల నిర్వహణలో చురుకైన పాత్ర పోషించినది. ఈ విధంగా సుమారు 60 నృత్య ప్రదర్శనలు 200 వరకు బహుమతులు సాధించి అనేకమంది ప్రముఖులచే ప్రశంసలు పొందిన స్టార్ విద్యార్థిని కుమారి ఆకుతోట లక్ష్మీ చందన సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల హసన్ పర్తి ప్రముఖులు ఉన్నంత అధికారులు రాజకీయ నాయకులు కుమారి ఆకుతోట లక్ష్మి చందనను అభినందిస్తూ ఆశీర్వదించారు

## విజ్ఞాన్ లో ఘనంగా "కౌముది కిరణాలు" పుస్తకావిష్కరణ .




పొన్నూరు నవంబర్ 14. జనం రిపోర్టర్: ప్రముఖ వ్యక్తుల జీవితాల్లోని ఎత్తుపల్లాలను బాగా రీసెర్చ్ చేసిన తర్వాతే టాక్ షోలో వారి గురించి చెప్తానని శ్రీకౌముది వెబ్ మ్యాగజైన్ ఫౌండర్ అండ్ ఎడిటర్ కిరణ్ ప్రభ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఎన్టీఆర్ విజ్ఞాన్ లైబ్రరీ, డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్, స్టూడెంట్ అఫైర్స్ విభాగాల ఆధ్వర్యంలో 57వ నేషనల్ లైబ్రరీ వారోత్సవాలను గురువారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా "కౌముది కిరణాలు" పుస్తకాన్ని ఆవిష్కరించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకౌముది వెబ్ మ్యాగజైన్ ఫౌండర్ అండ్ ఎడిటర్ కిరణ్ ప్రభ మాట్లాడుతూ ఇప్పటివరకు దాదాపు 1350 టాక్ షోలు నిర్వహించానని... అందులో భాగంగా దాదాపు 700 మంది ప్రముఖ వ్యక్తుల బయోగ్రఫీలను శ్రోతలతో పంచుకున్నానని తెలియజేశారు. ఒక టాక్ షోలో ప్రముఖ వ్యక్తి జీవితంలోని ఎత్తుపల్లాలను శ్రోతలతో పంచుకోవడానికి దాదాపుగా 15 పుస్తకాల వరకు చదివి... వాటిని సమగ్రంగా రీసెర్చ్ చేసి క్రమ పద్ధతిలో క్రోడీకరించుకున్న తర్వాతే చెప్తానని పేర్కొన్నారు. జీవితంలో ఎవరైనా ఎంత సంపాదించినా, ఏ హోదాకి వెళ్ళినా.... ఒదిగి ఉంటేనే మనకు విలువ ఉంటుందని విద్యార్థులకు తెలియజేశారు. బాగా ఎదిగిన తర్వాత మనం సమాజానికి ఏమిస్తామో అదే మిగులుతుందన్నారు. సంపాదించింది మనతో ఉండదని... ఎందుకంటే మనం వెళ్లిపోయిన తర్వాత, మన తర్వాత తరం ఏం చేస్తారో తెలియదు అన్నారు. అదే మనం సమాజానికి ఇస్తే ఏదో ఒక విధంగా అది పదిమందికి ఉపయోగపడుతుందన్నారు. తాను చెప్పే టాక్ షోలలో కేవలం పాజిటివ్ అంశాలను మాత్రమే శ్రోతలతో పంచుకుంటానని... ఇలా గొప్ప వ్యక్తుల బయోగ్రఫీలను శ్రోతలు విన్నప్పుడు... అందులో కొందరికైనా స్ఫూర్తి రగులుతుందన్నారు. స్ఫూర్తి అనేది వారిలో రగలడం వల్ల... వారు జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం సూటిగా దొరకపోయినా... పరిష్కారం వెతుక్కునే వెసులుబాటు కలుగుతుందన్నారు. విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ 700 మంది గొప్ప వ్యక్తుల బయోగ్రఫీలను విశ్లేషించి 40 నిమిషాల్లో అర్థమయ్యేలాగా విశ్లేషించి చెప్పగలిగిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరికి స్టోరీ టెల్లింగ్, స్టోరీ నరేట్ చేయడం అనేది తప్పకుండా రావాలన్నారు. అధ్యాపకులు అందరూ కూడా విద్యార్థులకు పాఠాలను స్టోరీ టెల్లింగ్ రూపంలో చెప్పగలిగితే సులభంగా అర్థమవుతుందన్నారు. విద్యార్థులందరిలో కూడా సమస్యలను ఎదుర్కొని, ఓటములను తట్టుకోవడానికి ధైర్యం ఉండాలని పేర్కొన్నారు. అనంతరం కిరణ్ ప్రభ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కిరణ్ ప్రభ సతీమణి కాంతి కిరణ్, విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పీ. నాగ భూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్మెస్ రఘునాథన్, మాజీ డిజిపి మాలకొండయ్య, ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, కౌముది కిరణాలు గ్రంథ రచయిత పెద్ది సాంబశివరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీవాణి ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం




అమరచింత వనపర్తి జిల్లా నవంబర్ 14 జనం రిపోర్టర్: అంతర్జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీవాణి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్ ఉపాధ్యాయ బృందం నెహ్రు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గంగాధర్ మాట్లాడుతూ ప్రపంచంలో చిల్డ్రన్ డే ను ఒక్కో దేశం ఒక్కో నెలలో జరుపుకుంటుందని విద్యార్థులకు తెలిపారు. మన భారతదేశం అంతర్జాతీయ బాల దినోత్సవాన్ని నవంబర్ 14న జరుపుకుంటుందని తెలిపారు. భారతదేశ తొలి ప్రధానిగా నెహ్రూ ఈ దేశంలోఎన్నో సంస్కరణలకు పునాది వేశారని విద్యార్థులకు తెలిపారు. ఆయనకు చిన్నపిల్లలు అంటే ఎంతో ఇష్టమని ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవం గా మన భారత ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం



బాలల దినోత్సవం పై సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో 160 మంది విద్యార్థులు 64 ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం లత, అభిలాష, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దళితుడి హత్య కేసును ఛేదించిన పొన్నూరు పోలీసులు..




పొన్నూరు నవంబర్ 14. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ములుకుదురు గ్రామంలో ఈ నెల 9వ తేదీన జరిగిన మాచవరం ఎస్సీ కాలనీకి చెందిన నక్కల దేవరాజు హత్యకు గురయ్యాడు. భార్య మాలతి ఫిర్యాదు మేరకు తెనాలి డిఎస్పి జనార్ధన్ రావు నేతృత్వంలో రూరల్ సీఐ కోటేశ్వరరావు, ఎస్సై కిరణ్ బాబు విచారణ చేపట్టి గురువారం నిందితులు గౌతమ్, సాయి, జోసెఫ్, మణికంఠ ,రాజు ఐదుగురు నిందితులను పొన్నూరు వారు ఈ జి బి సి రోడ్డు దగ్గర అరెస్టు చేశామన్నారు. పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి జనార్ధన రావు మీడియా సమావేశం లో మాట్లాడుతూ.. ఎస్సీ కులానికి చెందిన మృతుడు దేవరాజ్ ములుకుదురు గ్రామం విద్యుత్ శాఖలో బిల్లులు తీసే ఉద్యోగిగా పనిచేస్తుంటాడని ఈ క్రమంలో గ్రామం లో వాక జ్యోతి అనే గౌడ కులం మహిళతో చనువుగా ఉంటున్నాడని ఆమె బంధువులైన మాధవ్, మణికంఠలు మరో ముగ్గురు స్నేహితులకు రెండు లక్షల రూపాయలు ఆశ చూపి దేవరాజును ఈనెల 9 తేదీ రాత్రి ములుకుదురు గ్రామం విద్యుత్ సబ్స్టేషన్ వెనకాల కు తీసుకెళ్లి కంట్లో కారం కొట్టి ఇనప రాడ్లతో తలపై మొదగా దేవరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందాడని నిర్ధారించుకున్న ముద్దాయిలు ఐదుగురు పరారయ్యారని డీఎస్పీ తెలిపారు. ముద్దాయిలను జి బి సి రోడ్డు వద్ద అరెస్టు చేశామన్నారు. వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామన్నారు. వీరిని త్వరలో కోర్టుకు హాజరు పరుస్తామని పేర్కొన్నారు.

# సీఎం చంద్రబాబు ఆదేశాలు భేఖాతర్..




మొగల్తూరు, నవంబర్ 14 జనం రిపోర్టర్: పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మెయిన్ రోడ్ లో నిబంధనలకు విరుద్ధంగా గురువారం కొత్తగా బ్రాందీ షాపు ఏర్పాటు అయింది కాళీ వైన్స్ పేరుతో నిర్వాహకులు మెయిన్ రోడ్డుకి ఆనుకుని, గృహాలు , రామాలయం చేరువ లో బ్రాందీ షాపును ఏర్పాటు చేయడంతో పాటుగా అనధికారికంగా బహిరంగంగానే బారులు తలపించే విధంగా షెడ్లు వేసి, సిట్టింగ్ ను ఏర్పాటు చేశారు. రౌండ్ సిమెంట్ బల్లలను ఏర్పాటు చేసి సిట్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేయడంతో మందుబాబులు అక్కడే మద్యం సేవిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పర్మిట్ రూములకు, బెల్ట్ షాపులకు అనుమతి ఎక్కడా ఇవ్వలేదని, నిబంధనలను అతిక్రమిస్తే సంబంధిత షాపుల యజమానులపై, అధికారులపై చర్యలు తీసుకుంటామని సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే హెచ్చరించడం జరిగింది. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరికలను సైతం నర్సాపురం ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకుండా మొగల్తూరులో అనధికారికంగా బ్రాందీ షాపు ఏర్పాటుకు అనుమతి ఇవ్వడంపై ప్రజలు ఆగ్రహిస్తున్నారు. అంతేకాకుండా అనధికారికంగా బార్ సౌకర్యం కూడా కల్పించడంపై అధికారుల తీరును ప్రజలు ఎండగడుతున్నారు. మొగల్తూరు




మార్కెట్ కు దగ్గరగా ఈ బ్రాందీ షాపు ఏర్పాటు చేయడం వల్ల ఈ రోడ్డుమీద నిత్యం ప్రయాణించే విద్యార్థులు, మహిళలు ఇబ్బందులు పడే పరిస్థితులు నెలకొన్నాయి. కావున ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ఈ షాపును ప్రజలకు ఇబ్బంది లేని ప్రాంతానికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

# చాచా నెహ్రూ అందరికీ ఆదర్శం. ..



పొన్నూరు నవంబర్ 14. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలం దండమూడి గ్రామం ఎంపియుపి పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు , విద్యార్థులు భారత దేశ తొలిప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం నయుం భాషా మాట్లాడుతూ దేశ అభివృద్ధికి తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చేసిన సేవలను విద్యార్థులకు ఆయన పుట్టినరోజు బాలల దినోత్సవం గా ప్రకటించటం హర్షనీయమన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ



నార్పల/నవంబర్ 14(జనం రిపోర్టర్): మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణం దారులకు పలు సూచనలను సలహాలను అందించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు దుకాణాలను నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల కొనుగోలుదారులకు బిల్లులు ఇవ్వాలని, ఎమ్మార్పీ ధరలకు ఎరువులు విక్రయించాలని తెలిపారు. ధరల పట్టిక ప్రతి దుకాణంలోనూ ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమంలో ఎరువుల దుకాణాల తనిఖీ అధికారి ఎల్లప్ప, మండల వ్యవసాయ శాఖ అధికారి చెన్న వీరస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



హసన్ పర్తి మండలం నవంబర్ 14 జనం రిపోర్టర్: వరంగల్ నగర పరిధిలోని 65 డివిజన్ మునిపల్లి గ్రామాన్ని చెందిన ఉచిత. కుమార్ మరణించగా వారి కుటుంబ సభ్యులను పర్మార్శించిన్న 65 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరుకొండ శ్రీనివాసు గౌడ్ వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందించారు ఈ కార్యక్రమంలో మునిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నద్దునూరి. కిషన్,కాంగ్రెస్ నాయకులు కొలిపాక సాంబరాజు, మహిళా కార్యాకర్తలు ఉచిత స్వరూప, ఎలమ్మ, కృష్ణ వేణి , సులోచన శోభ కాంగ్రెస్ కార్యాకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు




రేపల్లె /నవంబర్ 14(జనం రిపోర్టర్): భారత మాజీ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక భాష్యం పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ కు బాలలంటే ఎంతో ఇష్టమని భారతదేశానికి తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశాన్ని ఎంతో అభివృద్ధి ప్రచారన్నారు నెహ్రూకు బాలాలంటే ఎంతో ఇష్టమని తెలియజేశారు బాలల అన్న గులాబీ పువ్వులను నెహ్రూకు ఎనలేని మక్కువ అన్నారు బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ రంగాల్లో పోటీలు నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు

## మౌంట్ ఫోర్ట్ పాఠశాల నందు
## ఘనంగా బాలల దినోత్సవం




రేపల్లె నవంబర్ 14 జనం రిపోర్టర్ : మౌంట్ ఫోర్ట్ పాఠశాల నందు బాలల దినోత్సవం గురువారం ఎంతో ఘనంగా నిర్వ రాహించటం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ హాస్య క్రీడలను నిర్వహించి చిరు బహుమతులను ఇచ్చి వారిని అన్ని రంగాలలో ముందుకు సాగేలా ప్రోత్సహించడం జరిగింది. ఈ సందర్భంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళు లర్పించారు. పాఠశాలలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వివిధ హాస్యాస్పదమైన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ఎంతగానో ఆనందింప చేసినారు. తదుపరి పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ మరియు వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి సృజనాత్మకతను దయ గుణం మరియు మంచి జ్ఞానాన్ని పెంపొందించుకొని గొప్ప పౌరులుగా ఎదగాలని సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల విజయవాడలోని సెయింట్ మాథ్యూస్ పబ్లిక్ స్కూల్ నందు జరిగిన 35వ జాతీయ మౌంట్ ఫోర్ట్ స్కూల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ నందు వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు ...

## చిరు వ్యాపారస్తులకు అండగా నేనున్నా

# ఎవరు కూడా ఆ ధైర్య పడకండి....

ఏ ఒక్క చిరువ్యాపారికి కూడా అన్యాయం జరగదు భరోసా కల్పించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్...



రామగుండం/నవంబర్ 14(జనం రిపోర్టర్): గోదావరిఖని ప్రధాన చౌరస్తా, లక్ష్మీ నగర్ లో పట్టణ సుందరి కరణనలో భాగంగా సింగరేణి ఆర్జీ వన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఈ సందర్భంగా కలిసినా చిరు వ్యాపారస్తులు వారికున్న అపోహలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, చిరు వ్యాపారస్తులకు నేనున్నానంటూ ఏ ఒక్క చిరు వ్యాపారికి కూడా అన్యాయం జరగదు అంటూ భరోసా కల్పించారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి, సుందరీకరణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కోరారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు ,మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు ,తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్ళపల్లి సర్పంచ్ జాలాదికి నివాళులర్పించిన అంబటి



పొన్నూరు నవంబర్ 14. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు రూరల్ మండలం మామిళ్ళపల్లి గ్రామ సర్పంచ్ జాలాది యానాది రావు గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆ విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ జాలాది యానాది రావు స్వగృహానికి వెళ్లి జాలాది పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి సంతాపం తెలిపి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మండల, పట్టణ వైఎస్ఆర్సిపి శ్రేణులు జాలాదికి నివాళులర్పించారు.

## ఆర్నకొండ ఉన్నత పాఠశాలలో

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



చొప్పదండి, జనం రిపోర్టర్,నవంబర్ 14: చొప్పదండి మండల కేంద్రంలోని ఆర్నకొండ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల లో భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతు....బాలల దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు చాలా చురుకుగా పాల్గొన్నారని ఉపాధ్యాయులుగా ఉన్న విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం కలుగుతుందని పని పట్ల గౌరవం పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఉపాధ్యాయులు లక్ష్మణ్ తదిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రహదారి వెంబడి పిచ్చి మొక్కలు తొలగించండి



పొన్నూరు నవంబర్ 14. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ఆలూరు- కట్టెంపూడి- తాళ్లపాలెం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపుల పిచ్చి మొక్కలు, ముళ్ళపొదలు పెరిగి రోడ్డుపై వాలిపోయి ప్రయాణానికి తీవ్ర ఇబ్బందిగా మారింది. రెండు వాహనాలు ఎదురెదురుగా రావాలంటే ప్రమాద భరితంగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం వ్యవసాయ పనులకు వెళ్లే ఈ రహదారి చిట్టెడవీని తలపిస్తుందని పేర్కొన్నారు. మొక్కలు వేపుగా పెరగటం వలన విష సర్పాలు ఎక్కువగా సంచరిస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## గీర్వాణి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



చొప్పదండి,జనం రిపోర్టర్,నవంబర్ 14 : చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటామని దేశ భవిష్యత్తు మన పిల్లల చేతుల్లో ఉందని నేటి బాలలే రేపటి పౌరులని ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు సిరిపురం శ్రీనివాస్,ఉపాధ్యాయులు సుమలత,సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ ,హైమావతి, అరుణ, సంజన, అనూష, విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్
## చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు

దాస్యం వినయ్ భాస్కర్



హసన్ పర్తి మండలం/నవంబర్ 14(జనం రిపోర్టర్): బాలల దినోత్సవం, మానవతావాది తోపుడు బండి సాదిక్ స్మారకార్థం గురువారం రోజున వడ్డేపల్లిలోని ఒయాసిస్ చారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, అల్పహారం అందజేసిన మాజీ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అనంతరం ఆయన మాట్లాడుతూ భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత దేశ మొదటి ప్రధాని నెహ్రూ కి పిల్లలు అంటే ఎంతో ఇష్టమని అన్నారు దేశ భవిష్యత్ తరగతుల గదుల్లో, చిన్నారుల చేతుల్లో ఉందని అన్నారు. ప్రపంచంలో అత్యధిక యువ శక్తి కేవలం భారతదేశంలోనే ఉందని తెలిపారు. షేక్ సాదిక్ అలీ మానవతావాది అని కొనియాడారు. చిన్నారులకు ఉచితంగా పుస్తకాలు అందించి,వారి విజ్ఞానాభివృద్ధి తోడ్పాటునందించిన మంచి మనసు ఉన్న మనిషి అని కొనియాడారు. చంద్ర ప్రకాశ్ అనాథలను చేరదీసి వారి బాగోగులు చూసుకోవడం అభినందనీయమని అన్నారు. ఒయాసిస్ చారిటబుల్ ట్రస్ట్‌కు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా 30 ఏండ్లుగా వారు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇమ్మడి రాజు లోహిత, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు నర్సింగ రావు(చిన్న), విద్యార్థి నాయకులు గంద్రకోట రాకేష్ యాదవ్, స్నేహిత్, నాయకులు ఆకుల మధు, మహేందర్, ప్రదీప్, ఉమేర్, హుస్సేన్, రవి, జేకే, అనిల్, నాగరాజు, విజయలక్ష్మి, సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# పిల్లలు దైవానికి ప్రతిరూపాలు

చిన్నారులను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సన్మార్గంలో నడపాలి

బాలల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ బ్యూరో,జనం రిపోర్టర్,నవంబర్ 14 : పిల్లలు దైవానికి ప్రతిరూపమని, వారిని సన్మార్గంలో నడిపిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో బాలల దినోత్సవం వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 80 శాతం పిల్లల భవిత ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని సన్మార్గంలో నడిపించాలని సూచించారు. పిల్లలకు సేవ చేయడం భగవంతునికి సేవ చేయడం లాంటిదేనని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను అనుకరిస్తారని, అందువల్ల వారిని తప్పుదోవ పట్టించే పనులు పెద్దలు చేయవద్దని పేర్కొన్నారు. నేర్చుకోవాలనే తపన, అంకితభావం, శ్రద్ధ ఉంటే ఏదైనా సాధించవచ్చని పిల్లలకు సూచించారు. విద్యతోపాటు నిర్దిష్ట లక్ష్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.



మహిళా, శిశు సంక్షేమ శాఖలో పనిచేసే అధికారులు ఉద్యోగులకు పిల్లలకు సేవ చేసే అదృష్టం కలిగిందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ పిల్లలు మంచి మార్గంలో పయనిస్తే కొంత కాలం ఇబ్బందులు, కష్టాలు, త్యాగం వంటివి ఉంటాయని, వాటిని ఎదుర్కొని ధైర్యంగా ముందుకు వెళితే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. చెడు మార్గంలో పయనిస్తే తాత్కాలిక సంతోషం మాత్రమే ఉంటుందని, భవిష్యత్తు అంధకారంగా మారుతుందని తెలిపారు. రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ శోభారాణి మాట్లాడుతూ పిల్లలకు సమాజంపై అవగాహన ముఖ్యమని అన్నారు. మత్తు పదార్థాలు, లైంగిక వేధింపుల నుండి పిల్లల్ని కాపాడడం ఉపాధ్యాయుల బాధ్యతగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్వయంగా చిన్నారుల కోసం రాసి, పాడిన పాటను ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్ ఆవిష్కరించారు. చిన్నారుల నృత్య ప్రదర్శన, చిన్నారుల వేషధారణ, మ్యాజిక్ షో ఆకట్టుకున్నాయి. దత్తత మాసం పోస్టర్ని అధికారులు ఆవిష్కరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ ఎ.డి నాగార్జున, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, డిసిపిఓ పర్వీన్ పాల్గొన్నారు.

## సింగరేణి మారుపేరుల సమస్య పైన

# స్పందించిన ఐఎన్టియుసి జన ప్రసాద్....

త్వరలో సీఎం రేవంత్ రెడ్డి తో సమావేశమై సమస్యను పరిష్కరిస్తామని బాధితులకు హామీ....




రామగుండం /నవంబర్ 14(జనం రిపోర్టర్): స్థానిక గోదావరిఖని లో జరిగిన ఆర్జీ-1 జనరల్ బాడీ సమావేశం లో ముఖ్య అతిథిలుగా హాజరైన రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్,ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ.. సింగరేణిలో గత కొన్ని సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతున్న మారుపేర్ల సమస్య నుండి విముక్తి కేవలం ఐఎన్టియుసి తో మాత్రమే అవుతది అని ,కచ్చితంగా తొందరలో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి మారుపేర్ల సమస్య నుండి ఇబ్బంది పడుతున్న డిపెండెన్స్ కి పరిష్కారం చూపిస్తానని వేదికగా చెప్పారు. గత బి అర్ ఎస్ ప్రభుత్వంలో టిబిజికెఎస్ యూనియన్లు చేయని మారుపేర్ల సమస్యను పరిష్కరిస్తామని , బాధితులు ఎవరు కూడా దిగులు పడొద్దు అని ధైర్యం ఇచ్చారు.

## వడుకాపూర్ లో మృతుని కుటుంబానికి పరామర్శ

- పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.



జూలపల్లి, నవంబర్ 14, జనం, రిపోర్టర్: జూలపల్లి మండలంలోని, వడుకాపూర్ గ్రామానికి చెందిన బొడిగె బక్కయ్య గౌడ్ ఇటీవలే తఅనారోగ్య కారణాలచేత మరణించగా విషయం తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వడుకాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నం రమేష్ నాయకులు ఆరెల్లి శ్రీనివాస్, పుల్లూరి రాజేశ్వరరావు, వేల్పుల లింగయ్య, లచ్చయ్య, మొగిలి, ఓదెలు, అంగరి వెంకటయ్య, గుర్రం లచ్చయ్య, మొండయ్య మరియు మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ సంకు సంతాప సభ



మొగల్తూరు నవంబర్ 14 జనం రిపోర్టర్ :హైకోర్టు న్యాయవాది సంకు శ్రీనివాసరావు (ఎస్ ఆర్) మరణం మొగల్తూరు తీర ప్రాంత ప్రజలకు తీరనిలోటని నర్సాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి భుజంగరాయులు అన్నారు. గురువారం మొగల్తూరు గ్రామపంచాయతీ పరిధి పాతకాలవలోని ఎస్సార్ నివాసంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేశింశెట్టి.శ్రీనివాస్,పాల రాంబాబు, బళ్ళ శ్రీను, పోతిరెడ్డి సూరిబాబు, తన్నీడి జయరాం తదితరులు ఉన్నారు.

## ప్రీతంకు ఘనస్వాగతం పలికిన ఎస్సీ సెల్ విభాగం చైర్మన్ భాస్కర్



హసన్ పర్తి మండలం నవంబర్ 14 జనం రిపోర్టర్: ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నగరి ప్రీతంకు వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ విభాగం చైర్మన్ ,కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గ్రేటర్ వరంగల్ పరిధి 65వ డివిజన్ దేవన్నపేటకు చెందిన నందిపాక భాస్కర్ ఘన స్వాగతం పలికారు ప్రీతం హనుమకొండ కు వచ్చిన క్రమంలో నక్కల గుట్టలోని ఓ హోటల్ వద్ద ఆయనకు స్వాగతం పలికారు అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17వ తేదీ ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం



పొన్నూరు నవంబర్ 14. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో ఈ నెల 17వ తేదీఆదివారం రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్స్ వారి వైద్య బృందం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో ఉచిత రక్తనాళాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ పొన్నూరు అధ్యక్షుడు డాక్టర్ జె. రవి రాకేష్ దేవ్ గురువారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఏవి ఫిస్టులా క్రియేషన్, అనారోగ్య సిరలు, లోతైన సిర రక్తం గడ్డ కట్టడం, అనూ రిజమ్స్, రక్తనాళాల వైకల్యం, ధమనుల వ్యాధులు, సిరల పుండ్లు, డయాబెటిక్ పాదం, ఎంబోలైజేషన్ తదితర రక్తనాళాలకు సంబంధించిన ఉచితముగా చూసి సలహాలు ఇవ్వబడునని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కింద ఏషియన్ హాస్పిటల్స్ లోనే ఉచితంగా చేస్తారు చికిత్సలు చేయబడునని తెలిపారు. ఆరోగ్యశ్రీ లేని వారికి 50 శాతం రాయితీతో హాస్పిటల్స్ లో వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంతో ఖర్చుతో కూడిన రక్తనాళాల వ్యాధులకు ఉచితంగా వైద్య సహాయం అందిస్తామని ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. పొన్నూరు పట్టణ పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం పాంప్లెట్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ ఎన్ బాలకృష్ణ, సర్వీస్ ప్రాజెక్టు డైరెక్టర్ వి రామారావు, రవి మేఘనాథ్ రాధాకృష్ణ భాను పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం
## ఎంపీ పుట్టా మహేష్ కుమార్



బుట్టాయిగూడెం/నవంబర్ 14(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా బుట్టాయి గూడెం మండలం లో ఎంపీ పుట్ట మహేష్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బుట్టాయిగూడెంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి సభ్యత్వ నమోదు ప్రారంభించిన మహేష్ కుమార్. బుట్టాయిగూడెం, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి సాధ్యపడుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి బుట్టాయిగూడెంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని ఎంపీ తెలిపారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా బలమైన కార్యకర్తలు తెదేపాకే ఉన్నారని ఎంపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## తెదేపా అధిష్టానం పై ముస్లిం మైనార్టీలు ఆగ్రహం



పొన్నూరు నవంబర్ 14. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా,పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు మంత్రి పదవిని టిడిపి అధిష్టానం ఇవ్వకపోవడాన్ని పొన్నూరు పట్టణ, మండల ముస్లిం మైనారిటీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. గురువారం స్థానిక షాదీ ఖానాలో మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ జగన్మోహన్ రెడ్డి పై పోరాటాలు చేసిన ఒకే ఒక వ్యక్తి ధూళిపాళ్ళ అన్నారు. అధిష్టానం పై పోరాటానికైనా సిద్ధమేని వారు సమావేశంలో తీర్మానించారు.

## మానవత్వం చాటిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్



బుట్టాయిగూడెం/నవంబర్ 14(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా బుటాయిగూడెం, మండలం ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అండగా నిలిచారు. టీడీపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనెందుకు ఎంపీ మహేష్ కుమార్ కోవ్వాడ నుంచి బుట్టాయిగూడెంనకు టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, నందిగం సీతారామ తిలక్ (బాబీ)గారు తో కలిసి గురువారం బయల్దేరారు. మార్గమధ్యలో ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో కన్నాపురం గ్రామానికి చెందిన సరికొప్పుల గంగరాజు అతని భార్య గాయపడ్డారు. కళ్ళముందే ప్రమాదం జరగడంతో స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ గారు కారులో నుంచి కిందకు దిగి గంగరాజు దంపతులను పరామర్శించారు. ఎంపీ ఆదేశాల మేరకు వ్యక్తిగత సిబ్బంది గంగరాజు దంపతులకు సపర్యలు చేశారు. ద్విచక్ర వాహనం ధ్వంసం కావడంతో క్షతగాత్రులకు కొంత ఆర్థిక సహాయం అందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వారిని మరో వాహనంలో ఆసుపత్రి తరలించారు. ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారూ వివరాలు సేకరించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పోలీసులను ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే తక్షణం స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను అటుగా వెళ్తున్న వాహన చోదకులు ప్రశంసించారు.



## కుల గణన లో అనవసరమైన అంశాలు ప్రశ్నావళి నుండి తొలగించాలి....



రామగుండం /నవంబర్ 14(జనం రిపోర్టర్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ఇంటింటి సర్వేలో భాగంగా ,సేకరిస్తున్న సమాచారంలో వ్యక్తిగత గొప్యతకు భంగం కలిగే అవకాశం ఉందంటూ, పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో దీని పై ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వాలని డిహెచ్పిఎస్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ కోరారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ.డివిజన్ లో జరుగుతున్న సర్వే వివరాలు పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ.. కుల గణన సర్వే మంచిదే ఐనప్పటికీ కేవలం అందుకు సంబంధించిన అంశాలకే పరిమితం అవ్వాలని ఆయన సూచించారు.అసలే రోజు రోజుకి దేశంలో, రాష్ట్రంలో వందల కొద్ది సైబర్ నేరాలు హెచ్చుమీరి ప్రజలకు చెందిన కోట్లాది రూపాయలను సైబర్ నేరస్థులు గల్లంతు చేస్తున్న నేపథ్యంలో ,కులగణన సందర్భంగా సేకరిస్తున్న సెల్ నంబర్లు, బ్యాంక్ ఖాతాలు, ఆధార్ కార్డు తదితర వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కితే మరింత ప్రమాదం ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు.ఇట్టి వివరాలు సైబర్ నేరస్తులకు చిక్కకుండా రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అదే విధంగా అవసరం లేని వివరాలను ఈ సర్వేలో సేకరిస్తున్నారని, కొన్ని ప్రశ్నల వల్ల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగే అంశాలను బహిర్గత పర్చాల్సిన అవసరం లేదని కోర్టులు సైతం చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. నాడు రేవంత్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారే అన్నారు. వ్యక్తిగత సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు, ప్రైవసీ ఆక్ట్, ఆర్టికల్ 21 ప్రకారం వ్యక్తిగత సమచారం ఇవ్వాల్సిన అవసరం లేదని, కాని నేడు ముఖ్యమంత్రి అవగానే ఇదే రేవంత్ కుల గణన సర్వే సేకరణ కు సంబంధించి ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రశ్నలను తక్షణమే తొలగించాలని, మద్దెల దినేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వసతులను పరిశీలించిన జనసేన పార్టీ ఎటపాక మండల అధ్యక్షులు మారాసు గంగాధర్



ఎటపాక /నవంబర్ 14(జనం రిపోర్టర్): అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎటపాక జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులతో సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా హాస్టల్ లో ఉన్నటువంటి సమస్యలను హెచ్ఎం ని అడిగి తెలుసుకోవడం జరిగింది అలాగే అక్కడున్నటువంటి వంటశాలను పరిశీలించి పిల్లలకు పెట్టే ఆహార పదార్థాలను పరిశీలించడం అలాగే పిల్లలకు పెట్టే మెనూ గురించి పిల్లలను అడిగి తెలుసుకోవడం జరిగింది అలాగే ఎవరైనా అల్లరి మూకలు పిల్లలనీ తప్పుగా ప్రవర్తించినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి సమస్యను పోలీస్ స్టేషన్కి తెలియజేయాలని హాస్టల్ లో పిల్లలకు బెడ్ సౌకర్యం లేదని కింద పడుకుంటున్నారని వాటర్ ప్రాబ్లం ఉందని ఫైర్ సేఫ్టీ పాటించడం లేదని అక్కడ ఉన్నటువంటి ఇబ్బందులను విద్య శాఖ మంత్రి దృష్టికి ఉన్నతాధికారుల దృష్టికి తాము తీసుకెళ్తామని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకురాలు సత్యనారాయణమ్మ యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకట్ ఉపాధ్యక్షులకు మందా సుబ్రహ్మణ్యం ఎడ్ల లోకేష్ కార్యదర్శి కార్తీక్ కుమారస్వామి ఎస్ కే సాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకన్న బాబు రంజిత్ రఘు వీరందరూ పాల్గొన్నారు

# సిపిఎం 3వ. జిల్లా మహాసభల విజయవంతానికి బూరి విరాళాలు ఇవ్వాలని పిలుపు.....



రామగుండం/నవంబర్ 14(జనం రిపోర్టర్): సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా మూడవ మహాసభల విజయవంతానికై గురువారం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ లోని దుకాణ సముదాయాలలో సిపిఎం కార్యకర్తల బృందం తిరిగి విరాళాలు సేకరించడం జరిగింది. మొదటిరోజు ?4618 రూపాయలు వసూలు అయినట్లుగా బృందం నాయకులు, ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు కామ్రేడ్ కాదాసి మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదటిసారి పార్టీ మూడవ మహాసభలు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కీలకమైన ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో జరుగుతున్నందున ఈ ప్రాంత ప్రజలు, వర్తక వ్యాపార వర్గాలు దుకాణదారులు అధిక మొత్తంలో విరాళాలు ఇచ్చి, మహాసభల విజయవంతానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం. రామాచారి, ఎన్. బిక్షపతి, కాదాసి. మల్లేష్, గీట్ల. లక్ష్మారెడ్డి, ఎం. సాంబయ్య, మధునయ్య, విజయ్, నారాయణ రావు, గుర్రం. మమత, జనగామ. సువార్త, కుమ్మరి. లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో బాలల దినోత్సవం




(కనిగిరి నవంబర్ 14 జనంరిపోర్టర్ ): కనిగిరి లోని ప్రభుత్వ హై స్కూల్ నందు నిర్వహిస్తున్నటువంటి భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లల పాఠశాల నందు బాలల దినోత్సవ వేడుకలు కనిగిరి మండల విద్యాశాఖ అధికారి యువి. నారాయణ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి మండలా విద్యాశాఖ అధికారి యువి నారాయణరెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీయుత సంజీవ్ షేక్ ఖాదర్ భాషా , టి.నాగ పద్మజ రాణి, తిరుపతమ్మ ఈ కార్యక్రమంను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భవిత పాఠశాల ఉపాధ్యాయులు ఎం.సైమన్ మరియు జి.గోపాలకృష్ణ మరియు ఆయా హబీబా మరియు భవిత పాఠశాల లోని విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

# గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే చిట్టెం



అమరచింత వనపర్తి జిల్లా /నవంబర్ 14(జనం రిపోర్టర్): అమరచింత పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాటికొండ రమేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి గురువారం హాజరయ్యారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డికి తాటికొండ రమేష్ దంపతులు స్వాగతం స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అమరచింత మునిసిపాలిటీ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్ సాయికుమార్ రవీందర్ కృష్ణారెడ్డి తో పాటు పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెడ్పీ హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



రాజవొమ్మంగి, నవంబర్ 14 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు విద్యార్థులు హేపీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు తొలుత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సమక్షంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ ఎస్ఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు విద్యార్థులు అంకితభావంతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో చప్పా సత్యనారాయణ,గుమ్మడి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి లో రాజకీయ జోక్యం బిఆర్ఎస్ కంటె కాంగ్రెస్ దే ఎక్కువ.....




రామగుండం /నవంబర్ 14(జనం రిపోర్టర్): సింగరేణి లో రాజకీయ జోక్యం గత బిఆర్ఎస్ కంటె కాంగ్రెస్ ప్రభుత్వానిదే ఎక్కువగా ఉందని, సింగరేణి సొమ్ము ను విచ్చలవిడిగా వాడుకుంటూ ప్రచారం మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటుందని, రాష్ట్రంలో మార్పు అంటే ఇదేనా అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఏఐటియుసి లో సివిల్ డిపార్ట్మెంట్ కార్మికులు చేరిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. సింగరేణి లో రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విధానాల వల్ల కార్మికులు, ఉద్యోగులు ప్రజలు మార్పు కోరుకుంటే సింగరేణి లో ఏఐటియుసి ని గుర్తింపు సంఘం గా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ని గెలిపిస్తే, సింగరేణి సొమ్ము ను రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల కు, అభివృద్ధి పనుల కోసం వాడుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వం మేమే చేసామని గొప్పగా ప్రచారం చేసుకోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. సింగరేణి రాష్ట్ర ప్రభుత్వ సంస్థ కాదని ప్రభుత్వ రంగ సంస్థ అని, సింగరేణి సొమ్ము రాష్ట్ర ప్రభుత్వం వాడుకునె హక్కు లేదని ఆయన అన్నారు. సింగరేణి సంస్థ స్వచ్ఛంద మని దానికి లాభాలు వచ్చిన, నష్టాలు వచ్చిన సింగరేణి కే సంబంధం అని, నష్టం వస్తె రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా బడ్జెట్ సపోర్ట్ చేయదని ఆయన అన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డ 33 వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. బకాయిలు వస్తెనె సింగరేణి మనుగడ కొనసాగుతుందని ఆయన అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదించిందని, దీని వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల కు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఏఐటియుసి తో పాటు పలు కార్మిక సంఘాలు పోరాటాలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు స్ట్రక్చర్ మీటింగు లు పెట్టాలని యాజమాన్యం ను కోరడం జరిగిందని ఆయన అన్నారు.

ఏఐటియుసి లో చేరిన సివిల్ డిపార్ట్మెంట్ కార్మికులు....

సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సివిల్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న కార్మికులు, వివిధ యూనియన్ లో పని చేస్తున్న నాయకులు ఏఐటియుసి లో చేరిన సందర్భంగా వారికి సీతారామయ్య కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. యూనియన్ లోకి వచ్చిన వారికి ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కమిటీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఏఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ సలహాదారు బిట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, ముస్కె సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి బాజీసైదా లు వారి నుద్దేశించి ప్రసంగించారు.నాయకులు నర్సింగరావు, ఆకునూరి శంకరయ్య, అటికేటి రాజు, వొన్నాల లక్ష్మి నారాయణ, జెరిపోతుల దేవయ్య, దాసరి శ్రీనివాస్, మేకల లింగయ్య, బొల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఏఐటియుసి లో చేరిన వారిలో తోట చెంద్రయ్య, బదుగు శంకరయ్య, బియ్యాల రామకృష్ణ, పుల్లూరి సాగర్, సంద రవిందర్, పొలసాని మహర్షి, బిక్షపతి, మిట్టపెల్లి మొగిలి, మిడివెల్లి రవిందర్, వెంకటస్వామి లు ఉన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు ప్రిన్సిపాల్ ఎల్.అమల కుమారి



జీలుగుమిల్లి/నవంబర్ 14(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా దర్బ గూడెం పీటర్ పాల్ స్కూల్ నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రిన్సిపాల్ ఎల్.అమల కుమారి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా గురువారం సెయింట్ పీటర్ అండ్ పాల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఏర్పాటు చేసిన జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమంలో విచారణ సహాయ గురువులు పి. హృదయ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిస్టర్ ఎల్.అమల కుమారి మాట్లాడుతూ పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విశేషమని అన్నారు. పిల్లలందరికీ సమాన విద్య అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులు అని పేర్కొంటూ, పిల్లలు బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. తెలుగు ఉపాధ్యాయులు కొప్పుల వెంకన్న మాట్లాడుతూ..చదువు అంటే కేవలం పుస్తకాలు చదవడమే కాదని, ఆటలు, పాటలు, చిత్ర లేఖనం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యలో భాగమేనని అన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్కు దూరంగా ఉండి పుస్తకానికి దగ్గర అవ్వాలని కోరారు.వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# 104 ఉద్యోగులు డాక్టర్ బిఆర్ అంబేద్కం విగ్రహానికి వినతి పత్రం అందజేత




రాజవొమ్మంగి, నవంబర్ 14 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక నైన్టీనైన్ బిల్డింగ్స్ రోడ్డులో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి గురువారం నివాళులర్పించి 104 ఉద్యోగులు శాంతియుతంగా తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా 104 సిబ్బంది మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో 104 ఉద్యోగులుగా 16 సంవత్సరాలుగా ప్రభుత్వ ఆధీనంలో పని చేస్తున్న వారిని వైసిపి ప్రభుత్వం వచ్చాక అరబిందో యాజమాన్యమునకు అప్పగించారని ఈ నాలుగున్నర సంవత్స కాలంలో డ్రైవర్లు డిఇఓలు చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు 104 ఉద్యోగులు శ్రీనివాస్,కనరాజు,సతీష్ మాట్లాడుతూ ఇతర ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగుల కంటే చాలా తక్కువ వేతనాలకు పని చేస్తున్నామని ప్రతి నెల వేతనాలు సక్రమంగా చెల్లించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్లు డిఇఓ లకు ఉద్యోగ భద్రత కల్పించి జీఓ నెం. ఏడు ప్రకారం వేతనాలు చెల్లించాలని తెలుపుతూ 104 సిబ్బంది సమస్యలు తక్షణం పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు.

# పాలమూరు ఎంపీ అరుణమ్మను అడ్డుకోవడం సిగ్గుచేటు



అమరచింత (మక్తల్ )నవంబర్ 14 జనం రిపోర్టర్: లగచర్ల ఘటనలో నిజా నిజాలు తెలుసుకునేందుకు పాలమూరు ఎంపీ డీకే అరుణ వెళితే ఆమెను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గుచేటని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. మహబూబ్నగర్ ఎంపి డీకే అరుణమ్మ అడ్డుకున్న కాంగ్రెస్ వైఖరిని ఆయన ఖండించారు. గురువారం మక్తల్ పట్టణకేంద్రంలోని ప్రసన్న బలరాం రెడ్డి నివాసంలో పట్టణ అధ్యక్షుడు శ్రీ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టారు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామంలో నిర్మించ తలపెట్టిన ఫార్మా కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణ విషయంలో జరిగిన ఘర్షణలో భాగంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ తన నియోజకవర్గంలోని బాధితులను పరామర్శించడానికి వెళ్తుంటే దారిలోనే అరుణమ్మను అడ్డగించడమేంటని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పార్లమెంట్ సభ్యురాలినే ఇంతగా ఇబ్బంది పెడుతుంటే, ఇక సామాన్యప్రజానీకం పరిస్థితి ఏంటని దుయ్యబట్టారు.ఇచ్చిన గ్యారంటీలను, హామీలను పక్కనపెట్టి, రోజుకో వింత పోకడపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే దిమ్మతిరిగే గుణపాఠం చెప్పడానికి తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బలరాంరెడ్డి ,ప్రసన్న, రాజశేఖర్ రెడ్డి కర్నె స్వామి , శ్రీనివాస్ రెడ్డి,రామ్ మాధవ్ ,జయానంద్ రెడ్డి, అశోక్ , కనకరాజు , విజయరామ్ పాల్గొన్నారు.

# ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మానవత స్వచ్ఛంద సంస్థ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం





పోలవరం/నవంబర్ 14(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా పోలవరం మండలం గుటాల గ్రామంలో సచివాలయం ఆవరణము నందు మానవతా స్వచ్ఛంద సంస్థ పోలవరం మండల యూనిట్ వారి ఆధ్వర్యంలో అకిరా కంటి పత్రి వారి సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించడం మైనది. చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు 273 మందికి కంటి పరీక్షలు చేయించుకున్నారు. అర్హులైన 37 మందికి ఎన్టీఆర్ వైద్య సేవలో ఉచితంగా కంటి ఆపరేషన్ చేయుటకు రాజమండ్రి తమ హాస్పిటల్ కు తీసుకువెళ్లారు. అవసరమైన పేద ప్రజలకు మానవత స్వచ్ఛంద సంస్థ పోలవరం వారిచే ఉచితంగా కళ్ల జోళ్ళు అందిస్తామని మానవత సంస్థ అధ్యక్షులు పూనెం పోసిబాబు గారు తెలియజేసారు. కార్యక్రమంలో మండల ఎం. పి. పి సుంకర వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మానవత సంస్థ తరుపున అధ్యక్షులు పూనెం పోసిబాబు, సెక్రటరీ తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ సిద్ధా కృష్ణమూర్తి, సుందర సత్యనారాయణ, పరిశీలకులుగా రిజనల్ చైర్మన్ చంద్రయ్య మరియు జిల్లా ఎమర్జెన్సీ విభాగం సభ్యులు సాయన సుబ్బారావు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాపిశెట్టి శ్రీధర్



హసన్ పర్తి మండలం నవంబర్ 14 జనం రిపోర్టర్: హసన్ పర్తి మండల పరిధిలోని సుబ్బయ్య పల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ ఏకైక కుమారుడు పుట్ట రాహుల్ ప్రణతి నూతన దంపతులను ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలియజేసిన హసన్ పర్తి మండల నాయకులు

# తిప్పడంపల్లి జెడ్ పి హెచ్ ఎస్ లో ఘనంగా బాలల దినోత్సవం



ఆత్మకూర్ వనపర్తి జిల్లా నవంబర్ 14 జనం రిపోర్టర్: అంతర్జాతీయ బాలల దినోత్సవం గురువారం ఆత్మకూరు మండలం ఇప్పడం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూకు ఘన నివాళి అర్పించారు. హెచ్ఎం రాజేంద్రప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవం ప్రత్యేకత పై హెచ్ ఎం విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. చిన్నారులకు సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరవింద్ శేఖర్ విజయ లక్ష్మి అక్తర్ పాషా మహేష్ చంద్రశేఖర్ షంషీర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు




(కాకుమాను నవంబర్ 14 జనం రిపోర్టర్): మండల పరిధి పెద్దివారిపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు జరిగాయిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కాండ్రు. అరుణ కుమారి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వల్లూరి .అశోక్, మాజీ సర్పంచ్ చెన్నుపాటి. శ్రీనివాసరావు, పాల్గొని కార్యక్రమంలో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్సి రాజ్యలక్ష్మి,సచివాలయ సిబ్బంది, విద్యార్థులు,తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ సుభాని కట్టను ప్రారంభించిన టిడిపి నాయకులు ఆకుల బాబు....





నార్పల/నవంబర్ 14(జనం రిపోర్టర్): మండల కేంద్రంలోని స్థానిక ఉయ్యాలకుంట కాలనీలో గురువారం సాయంత్రం నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) మహబూబ్ సుభాని కట్టను ప్రారంభించారు గతంలో శిథిలమైన ఈ కట్టను స్థానిక ప్రజల విన్నపం మేరకు మరమ్మత్తులు చేయించారు పనులు అన్ని పూర్తి కావడంతో గురువారం ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు స్థానిక కాలనీవాసులు ఆకుల బాబుకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు, పాల్గొన్నారు ఆర్ఎంపీ డాక్టర్ ఇస్మాయిల్, పవన్, ప్రదీప్, బుడిగె సుబ్బరాయుడు, రామాంజి, వేణు, తదితరులు పాల్గొన్నారు

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్



**అమరావతి,:** ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలలోని శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కోసం వచ్చారు. ఈ సందర్భంగా, కేజ్రీవాల్‌ను అధికారులు ఘనంగా స్వాగతించారు. ఆయన తన భార్య సునీతతో కలిసి శ్రీవారి దర్శనం చేసుకొని, ఆర్జిత సేవలో పాల్గొన్నారు. కేజ్రీవాల్ , ఆయన కుటుంబం నిన్న హైదరాబాద్ చేరుకుని, అక్కడి నుంచి ఇండిగో విమానంలో రేణిగుంట విమానాశ్రయంలో చేరారు. అక్కడ ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం, కేజ్రీవాల్ కుటుంబం రోడ్డు మార్గంలో తిరుమల చేరుకుని, రాత్రి అక్కడ వసతి ఏర్పాట్లు చేశారు. ఈ రోజు ఉదయం శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఇదిలా ఉంటే.. తిరుమలలో భక్తుల రద్దీ ఈరోజు సాధారణంగా ఉంది. స్వామివారి సర్వదర్శనానికి 4 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టీటీడీ ప్రకారం, శ్రీవారి దర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతుందని తెలిపింది. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు ఉన్న భక్తులు 3 గంటల్లో దర్శనం పూర్తి చేసుకుంటారని కూడా పేర్కొంది. నిన్న 66,449 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు, అందులో 20,639 మంది భక్తులు తలనీలాల మొక్కులు చెల్లించారు. హుండీ ఆదాయం కానుకల రూపంలో రూ. 4.12 కోట్ల వరకు వసూలు అయిందని టీటీడీ వెల్లడించింది.

## ఏపీ డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు



**అమరావతి,:** ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఎన్నికయ్యారు. ఈ మేరకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఈ పదవికి ఒక్క నామినేషనే దాఖలు కావడంతో రఘురామ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. అయితే.. ఎన్డీయే కూటమి తరపున శాసనసభ డిప్యూటీ స్పీకర్ పదవికి ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. రఘురామతో పాటు మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ కూడా ఉన్నారు. అలాగే, వీరితో పాటు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, ఉపసభాపతి స్థానానికి నామినేషన్ దాఖలు చేయటం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు చెప్పుకొచ్చారు. ఇతర ఏ నామినేషన్‌లు రాకపోతే తన ఎన్నిక ఏకగ్రీవం అవుతుందన్నారు. ఇక, తాజా ఎన్నికల్లో పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం నుంచి రఘురామ కృష్ణరాజు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అంతకు ముందు 2019 ఎన్నికల్లో నరసాపురం పార్లమెంట్ స్థానం నుంచి వైసీపీ తరపున పోటీ చేసి గెలిచారు. 2024 ఎన్నికలకు ముందు రఘురామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన తెలుగు దేశం పార్టీలో చేరారు.

## ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం విపక్షాల బాధ్యత



హైదరాబాద్: రాష్ట్ర అసెంబ్లీలో లీడర్ ఆఫ్ ది హౌస్, లీడర్ ఆఫ్ ది అపొజిషన్ ఇద్దరికీ సమాన అవకాశాలు ఉంటాయని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సభను సమర్థవంతంగా నడిపే బాధ్యత స్పీకర్‌పై ఉంటుందన్నారు. సభలో ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం విపక్షాల బాధ్యత అని పేర్కొన్నారు. నేడు(నవంబర్ 14) బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని ఎస్‌సీఈఆర్టీ(స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్)కార్యాలయ ప్రాంగణంలో 'విద్యార్థులు అండర్-18 మాక్ అసెంబ్లీ' కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... మాక్ అసెంబ్లీ వంటి సమావేశాలు సమాజానికి చాలా అవసరమని తెలిపారు. శాసన సభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు, సమాధానాలు, ఇతర అంశాలను విద్యార్థులు గమనించాలని సూచించారు. 'విపక్షాలు ఆందోళన చేసినా ప్రభుత్వం సమన్వయంతో సభను నడిపించేలా చూడాలి. కానీ దురదృష్టవశాత్తు ఈరోజుల్లో కొందరు సభను ఎలా వాయిదా వేయాలా అనే విధంగా చేస్తున్నారు. చైల్డ్రన్ మాక్ అసెంబ్లీని స్ఫూర్తిదాయకంగా నిర్వహించిన మీ అందరినీ అభినందిస్తున్నా. జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్, అగ్రికల్చర్ రెవల్యూషన్ తీసుకొచ్చారు. వారి వల్లే మనకు సమాజంలో ఇవాళ అవకాశాలు వచ్చాయి. దేశంలో నిర్బంధ విద్య అమలు చేసేందుకు సోనియా గాంధీ, మన్మోహన్ ఎంతో సింగ్ కృషి చేశారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కును అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీది. ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేసేందుకు 25 ఏళ్ల వయసు నిబంధన ఉంది. ఓటు హక్కు పొందేందుకు వయోపరిమితి 21 సంవత్సరాల నుంచి 18ఏళ్లకు తగ్గించారు. అదే విధంగా అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థుల వయోపరిమితి తగ్గించాల్సిన అవసరముంది. 21 ఏళ్లు పూర్తి చేసుకున్న వారికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తూ చట్ట సవరణ చేయాలి. దీని వల్ల యువత రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉంటుంది. 21 ఏళ్లు నిండిన వారు ఐఏఎస్, ఐపీఎస్‌లుగా పనిచేస్తున్నప్పుడు... 21 ఏళ్లు నిండిన వారు శాసనసభ్యులుగా కూడా రాణిస్తారని బలంగా నమ్ముతున్నా. చిల్డ్రన్ మాక్ అసెంబ్లీలో ఇలాంటి బిల్స్‌ను పాస్ చేయడం అభినందనీయం' అని తెలిపారు.

### బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

## తెలంగాణలోని ఈ జిల్లాల్లో వర్షాలు



హైదరాబాద్: వర్షాకాలం ముగిసినప్పటికీ.. తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. తాజాగా, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో పగటిపూట పొడి వాతావరణం ఉంటుందని, సాయంత్రం చల్లగా ఉండటంతోపాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. హైదరాబాద్ నగరంలో వాతావరణంలో స్వల్ప మార్పులు ఉంటాయని తెలిపింది. కాగా, హైదరాబాద్‌లో గురువారం ఉదయం నుంచీ మేఘావృతమై.. చల్లని వాతావరణం కొనసాగుతోంది. మరోవైపు, తెలంగాణ రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 15 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో 18 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. చలి పెరుగుతున్న క్రమంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అస్తమా, దగ్గు, జలుబు ఉన్నవారు, వృద్ధులు, చిన్న పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. అవసరమైతే తప్ప చలి ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు రావొద్దని సూచిస్తున్నారు. వెచ్చటి దుస్తులు ధరించాలని చెబుతున్నారు. వేడిగా ఉన్నప్పుడే ఆహార పదార్థాలను తీసుకోవాలని, రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మరోవైపు, బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రకాశం, తిరుపతి, చిత్తూరు, బాపట్ల, నెల్లూరు, అన్నమయ్య జిల్లాల్లోని పలు చోట్ల వర్షాలు కురుస్తాయని పేర్కొంది. గుంటూరు, కడప, విశాఖపట్నం, అనకాపల్లి, కృష్ణా, శ్రీసత్యసాయి, తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, అనంతపురం జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

# పసుపు రంగుకు ఎర్ర నిరసనలు...




పొన్నూరు నవంబర్ 14. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లు తెదేపా అధిష్టానానికి గత రెండు రోజుల నుండి సెగలు పుట్టిస్తున్నారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నామినేటెడ్ పదవులతో పాటు క్యాబినెట్ హోదా పదవులను ప్రకటించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో సీనియర్ తెదేపా నాయకుడు ఆరుసార్లు పొన్నూరు నియోజకవర్గంలో తిరుగులేని మెజారిటీతో విజయం సాధించిన ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు పదవుల్లో ఇంకిత చోటు దక్కకపోవటంతో నియోజకవర్గస్థాయిలో తెలుగు తమ్ముళ్లు ఆగ్రహ జ్వాలలు వ్యక్తం చేస్తున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన నాటినుండి తెదేపాకి నియోజకవర్గంలో తిరుగులేని మెజారిటీ సాధించటమే కాకుండా శాసనసభలో ప్రతిపక్ష గొంతుకను విప్పి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన ధూళిపాళ్లకు ఏ పదవి దక్కకపోవడం తెలుగు తమ్ముళ్లను ఓకింత అసహనానికి గురిచేసింది. గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురొడ్డి జైలుకు వెళ్ళటమే కాకుండా అనేక అవమానాలు చవిచూసిన ధూళిపాళ్లకు పదవి దక్కకపోవడం నియోజకవర్గం లో అన్ని వర్గాల ప్రజలతో పాటు సెకండ్ కేటగిరి నాయకులను కలత చేందించింది.

ధూళిపాళ్లను కాదని రాష్ట్రంలో, జిల్లాలలో కొత్త ముఖాలను, జూనియర్లకు నామినేటెడ్ పదవులు తోపాటు విప్ పదవులు కూడా అధిష్టానం కేటాయించటం తమ్ముళ్లకు మింగుడు పడని వైనం. నియోజకవర్గంలో పార్టీ కేడర్లోని నాయకులు రోజుకొక మీడియా సమావేశం ఏర్పాటు చేసి అధిష్టానం పై నిప్పులు చేరుగుతున్నారు. పట్టణానికి చెందిన నియోజకవర్గం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి తన పదవికి రాజీనామా చేసినట్లు మీడియా ముఖంగా ప్రకటించాడు. మరో పక్క ఎస్సీ ,ముస్లిం- మైనారిటీ నాయకులు బహిరంగంగా మీడియా ద్వారా అధిష్టానం దృష్టికి వెళ్లాలని మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి రసరసలాడుతున్నారు. ధూళిపాళ్లను కాదని జిల్లాలోనే కొందరికి పదవులు కట్టబెట్టడం తెలుగు తమ్ముళ్లకు మింగుడు పడటం లేదు. బహిరంగంగా అధిష్టానంతో ధూళిపాళ్ల వ్యవహారం తాడోపేడు తేల్చుకుంటామని ప్రతిన పూనుతున్నారు. స్వ పార్టీలోనే విపక్ష గొంతుక ఏ స్థాయికి వెళుతుందో నని నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారు. మరోపక్క ప్రతిపక్ష వైసిపి శ్రేణులు పొన్నూరు నియోజకవర్గంలోని తెదేపాలో పదవి ముసలం చెలరేగటంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ధాన్యం కొనుగోళ్లేవి..



రైతులు ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంటలు సకాలంలో అమ్ముడుపోకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే భయమేస్తున్నది.నాలుగు నెలలపాటు కంటికి రెప్పలా కాపాడుకుని నాలుగు పైసలు ఇంటికి తెచ్చుకోవడానికి ఎన్ని వ్యయప్రయాసలు పడాలో ఒక్క రైతులకే తెలుసు. విత్తనాలు వేసే దగ్గర నుంచి పంట కోత వరకు అప్రమత్తంగా లేకపోతే అంతే సంగతులు. వెనుకట ధాన్యం ఇంట్లోని గుమ్మిలో నిండుగా ఉంటే సంక్రాంతి పండుగ ఘనంగా చేసుకునే ఆనవాయితీ. విత్తనాలు నకిలీ, పురుగు మందులు నకిలీ, ఎరువులు నకిలీ, దానిపైనా అలివిగాని యాంత్రీకరణ రైతును కుంగదీస్తున్నది. అంతా బాగుంది అనుకునేలోపే అకాల వర్షాలు పంటలను కబలిస్తున్నాయి. ఇప్పుడు వానాకాలం. దాదాపు 80 శాతం పంటలు పొలాల నుంచి కళ్లాలకు చేరాయి. రాష్ట్రంలో కొన్ని చోట్ల కోతలు ఇప్పటికే పూర్తికాగా, మరి కొన్ని ఇంకా జరుగుతూనే ఉన్నాయి. సాక్షాత్తు కొనుగోళ్ల విషయంలో సర్కారు ఉమ్మడి జిల్లాల వారిగా ఐఏఎస్ అధికారులను నియమించినా పరిస్థితి చక్కబడలేదు. రైతులు కళ్లాలు, మార్కెట్ యార్డుల దగ్గర రోజుల తరబడి వేచిఉండక తప్పని దుస్థితి. వరికోతలు పూర్తయినా కొనుగోళ్లు మాత్రం ఒక అడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కిలా ఉంది. వ్యవసాయాధికారులు నీమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. పంటల కోతల ప్రారంభం నుంచే కొనుగోళ్లకు సన్నాహాలు చేయాల్సిన సర్కారు, అవి దాదాపు పూర్తయినా వేగం పుంజుకోలేదు. దీంతో కళ్లాలు, మార్కెట్ యార్డుల్లో ధాన్యం వానలకు తడిసి ముద్దవుతున్నది. కొన్నిచోట్ల మొలకెత్తే పరి స్థితి. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియోకాన్ఫరెన్స్ పెట్టినా, పౌర సరఫరాల శాఖతో మంత్రి సమీక్షలు చేసినా పరిస్థితి కొలిక్కి రాలేదు. కళ్లాలు, మార్కెట్ యార్డుల్లో కనీస సౌకర్యాలు లేవు. రైతులకు సర్కారు సరఫరా చేయాల్సిన టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అవసరాలకు అనుగుణంగా అందుబాటులో లేవు. అలాగే ఒక్కసారి రైతు ధాన్యం విక్ర యించాక, దాని బాధ్యత ఇక సర్కారుదే. అక్కడి నుంచి రవాణా చేసు కోవాల్సింది అధికారులే. ధాన్యం కొనలేమంటూ మిల్లర్లు చేతులేత్తేస్తే ఇటు వ్యవసాయ శాఖ, అటు పౌరసరఫరాల శాఖ ఏం చేస్తు న్నట్టు? యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదా? తగినంత మేర యంత్రాంగాన్ని ఏర్పాటు చేసు కోవాల్సిన బాధ్యత సర్కారుదే కదా? ఇప్పటికే పెట్టుబడులందక ప్రయివేటు వడ్డీలు తెచ్చి అష్టకష్టాలు పడుతున్న రైతాంగాన్ని, ఒకవైపు అకాల వర్షాలు, మరోవైపు కొనుగోళ్లల్లో జరుగు తున్న ఆలస్యం నష్టం చేస్తున్న మాట వాస్తవం కాదా? మనది వ్యవ సాయ ప్రధానమైన రాష్ట్రమైనా, రైతులు తమ ఉత్పత్తులను అమ్ము కోవడానికి పడే అవస్థలెన్నో. రాష్ట్రంలోని 276 యార్డులున్నాయి. ప్రధాన కేంద్రాలైన వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్నగర్, జమ్మికుంట, కేసముద్రం, జగిత్యాల, మహబూబాబాద్ తదితర మార్కెట్లో ద్వారా ఏడాదికి రూ.120 కోట్లు వస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అలాగే ఆయా యార్డుల్లో ధాన్యం నిల్వ కోసం గోదాములేవు. స్థలాలు ఉన్నా నిర్మాణం చేపట్టలేదు. గత బీఆర్ఎస్ సర్కారు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం అదే పరిస్థితిని కొనసాగి స్తుందా? కేవలం 54 యార్డుల్లోనే ఎలక్ట్రానిక్ తరహా విధానం అమలవుతుండటం గమనార్హం. కొన్ని చోట్ల వే బ్రిడ్జిలు లేవు. మరికొన్ని చోట్ల ఉన్నా, అవి పనిచేయవు. కొనుగోలు కేంద్రాలు ఎన్నున్నా, పని జరగకపోతే రైతల కేంటి ప్రయోజనం? తొలిసారిగా 91.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకు న్నామని ప్రభుత్వం గొప్పగా చెబుతున్నది. కానీ ఆచరణేది రైతులు సున్నిత మనస్కులు అంటూనే కొను గోళ్లకు సరిగ్గా ఏర్పాట్లు చేయకుండా వారి మనస్సును నొప్పిస్తున్నది. పండిన ప్రతి గింజనూ కొంటామంటూనే అందుకు తగ్గట్టుగా సన్నాహాలు చేయకపోవడం దారుణం. గతంలో అవకతవకలకు పాల్పడిన మిల్లర్లకు ధాన్యం ఇచ్చేది లేదని సర్కారు అంటున్నది, మంచిదే. మరి ప్రత్యామ్నాయ ఏర్పాట్లేవి? కేవలం సన్నాలకు మాత్రమే రూ.500 బోనస్ ఇస్తూ, దొడ్డు బియ్యానికి ఇవ్వకపోవడాన్ని రైతులు తప్పుబడుతున్నారు. అక్టోబరు మొదటి వారంనుంచే కొనుగోలు చేస్తామన్న పౌరసరఫరాల శాఖ మంత్రి, ఇప్పటికీ కొనుగోళ్ల వేగాన్ని పెంచడంలో విఫలమయ్యారు. ఇది నిజంగా రైతులను వంచించడమే.

# నిరుపేదలకూ నికార్సైన వైద్యం



ఐటి రంగంలో బెంగళూరు తర్వాత ద్వితీయ స్థానాన్ని అందిపుచ్చుకున్న భాగ్యనగరం, వైద్య రంగంలోనూ తనదైన ముద్ర వేస్తోంది. దేశంలోనే అత్యుత్తమ వైద్యసేవలు అందించే నగరాల్లో ఒకటిగా ఇప్పటికే పేరు సంపాదించుకుంది. దేశవిదేశాల నుంచి ఇక్కడకు తరలివచ్చే రోగులే ఇందుకు నిదర్శనం. వైద్య రంగంలో చోటు చేసుకుంటున్న వినూత్నమైన మార్పులను అవగాహన చేసుకుంటూ, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అవపోసన పడుతూ- పుట్టలకొద్దీ పుట్టుకొస్తున్న కొత్తరకం వ్యాధులను అరికట్టేందుకు ఇక్కడి వైద్యులు నిరంతరం శ్రమిస్తున్నారనడంలో సందేహం లేదు. ఈ క్రమంలో వైద్యపరంగా రెండు వినూత్నమైన పరిణామాలకు హైదరాబాద్ కేంద్రబిందువుగా మారడం హర్షించదగిన విషయం. ఇందులో ఒకటి ఇకపై శస్త్రచికిత్స ద్వారా చేతుల మార్పిడి కూడా సాధ్యమేనంటూ అపోలో ఆస్పత్రి వైద్యులు ముందుకు రావడం. రెండవది- జీర్ణకోశ వ్యాధులకు దారితీస్తున్న హెచ్. పైలోరి అనే బ్యాక్టీరియాపై విస్తృత పరిశోధనలు సాగించేందుకు వీలుగా ఓ రీసెర్చ్ కేంద్రం ఏర్పాటుకు ఏషియన్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (ఏఐజి) ఆస్పత్రి యాజమాన్యం పూనుకోవడం. బ్రెయిన్ డెడ్ అయిన రోగులనుంచి గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు వంటి అవయవాలను సేకరించి, వాటిని బతికున్న రోగులకు అమర్చడమే తప్ప, వైద్యపరంగా చేతుల మార్పిడి ప్రక్రియ అసాధ్యమని అందరూ భావిస్తున్న తరుణంలో అపోలో వైద్యులు ఇది సులభసాధ్యమేనని భరోసా ఇవ్వడం వైద్యరంగంలో ఒక కీలక పరిణామంగా చెప్పుకోవచ్చు. ముక్కలుగా తెగిపడిన చేతి భాగాలను కూడా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో అతికించవచ్చంటూ వారు చెబుతున్న మాటలు.. చేతులు లేని లేదా ప్రమాదంలో చేతులు కోల్పోయిన వేలాది మందికి భరోసా ఇస్తాయనడంలో సందేహం లేదు. అయితే బ్రెయిన్ డెడ్ అయిన రోగుల బంధువుల నుంచి సహకారం అందితే తప్ప డాక్టర్లు చేయగలిగిందేమీ ఉండదు. ఈ దిశగా ఇప్పటికే అవయవ దానంపై అవగాహన కల్పించేందుకు విశేషమైన కృషి చేస్తున్న జీవన్ దాన్ వంటి సంస్థలు ఇకపై చేతుల దానానికీ నడుం బిగించవలసి ఉంటుంది. బ్రెయిన్ డెడ్ అయినవారి చేతులను దానం చేస్తే, మరణానికి చేరువైన తమ బంధువుకు చేతులు లేవనే భావన కుటుంబ సభ్యులలో కలగకుండా ఉండేందుకు కృత్రిమ చేతులను అమర్చుతామన్న అపోలో వైద్యుల హామీ ఎంతో ఉదాత్తమమైనది. ఇక రెండో విషయానికొస్తే, ఉదర సంబంధిత వ్యాధులు వస్తే చికిత్స కోసం ఆస్పత్రులకు పరుగు పెట్టడంతప్ప ఆ వ్యాధులు దేని వల్ల కలుగుతున్నాయనే అవగాహన సాధారణ ప్రజానీకానికి ఉండదు. ఈ నేపథ్యం లో మన దేశంలో దాదాపు 50 -60 కోట్ల మంది ప్రజలు హెచ్.

పైలోరీ బ్యాక్టీరియా వలన కలిగే వ్యాధులబారిన పడుతున్నారంటూ నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ బారీ మార్షల్ చెప్పిన మాటలు వింటే వెన్నులో వణుకు పుట్టక మానదు. అల్సర్లు, ఉదరకోశ క్యాన్సర్లకు ఈ బ్యాక్టీరియానే కారణమంటున్న ఆయన, 90 శాతం చిన్నపిల్లలకు తల్లి ద్వారానే ఈ సూక్ష్మక్రిములు సోకుతాయంటున్నారు. హెచ్- పైలోరీ బ్యాక్టీరియాపై పరిశోధనల కోసం తన శరీరాన్నే ఒక ప్రయోగశాలగా మార్చుకున్న త్యాగధనుడు డాక్టర్ మార్షల్ పేరును బ్యాక్టీరియాపై విస్తృత పరిశోధనల కోసం ఏఐజి ఆస్పత్రి యాజమాన్యం ఏర్పాటు చేసిన రీసెర్చ్ సెంటర్‌కు పెట్టడం ఎంతయినా సమంజసం. భారతదేశం నిరుపేదలకు పుట్టినిల్లు. దాదాపు 145 కోట్ల దేశ జనాభాలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారి సంఖ్యే అధికమనడంలో సందేహం లేదు. రెండు పూటలా కడుపు నింపుకోవడమే గగనంగా మారిన ఇలాంటి మోడువారిన జీవులకు పౌష్టికాహారం దొరకదు సరికదా రోగాలు రొష్టులు వస్తే చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించవలసిందే తప్ప మరో దారి ఉండదు. కాబట్టి, వైద్య రంగం లో వెలుగు చూస్తున్న సరికొత్త ఆవిష్కరణలు ఇలాంటి అభాగ్యజీవులకు అందినప్పుడే వాటికి ఫలితం ఉంటుంది. ఖరీదైన వైద్యానికి నోచుకోని పేదలకు సరికొత్త చికిత్సా విధానాలు అందాలంటే, వైద్యరంగంలో చోటు చేసుకుంటున్న మార్పులను, ఆధునిక శస్త్ర చికిత్సా విధానాలను ప్రభుత్వ ఆసుపత్రులు కూడా అందిపుచ్చుకోవాలి. ఇందుకు తగిన రీతిలో ఆసుపత్రులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలకు చిరునామాగా మారుతున్న భాగ్యనగరంలోని కార్పొరేట్ ఆస్పత్రులు సరికొత్త వైద్య విధానాలను, చికిత్సా పద్ధతులను పేదలకు చేరువ చేయడంలో చొరవ చూపాలి. అప్పుడే వైద్యో నారాయణో హరిః అనే నానుడికి సార్థకత.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com